


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి : 14 సంచిక : 39 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 07-02-2026 పేజీలు :12 వెల :03/-


## రైతే రాజు రాజముద్రే భరోసా: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- కలుగొట్లలో వైభవంగా 'మీ భూమి -మీ హక్కు' కార్యక్రమం
- రైతులకు అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పాస్‌బుక్కుల పంపిణీ
- ఎమ్మిగనూరు అభివృద్ధికి వరాల జల్లు-టెక్స్‌టైల్ పార్క్, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు
- రాయలసీమను 'రతనాల సీమ'గా మారుస్తాం: సీఎం ధీమా





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రాష్ట్రంలో ప్రతి రైతు తన భూమిపై సర్వహక్కులు కలిగి ఉండాలని, ఆ ఆస్తికి ప్రభుత్వమే పూర్తి భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్ల గ్రామంలో నిర్వహించిన **'మీ భూమి-మీ హక్కు'** కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను ఆయన పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రజా ప్రయోజనమే పరమావధి: మంత్రుల ప్రశంసలు. ఈ సభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్


వివరాలు 3 లో.....


## భారత చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ వేదిక కావాలి: డిప్యూటీ సీఎం



**హైదరాబాద్, ఫిబ్రవరి 06:**

గద్దర్ పేరు మీద అవార్డులను రెండో ఏడాది ఇస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉగాది పర్వదినం టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. టాలీవుడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లో తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ సమావేశం అయ్యింది. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత.. గద్దర్ పేరు మీద అవార్డులను రెండో ఏడాది ఇస్తున్నామన్నారు. ఉగాది పర్వదినం రోజు.. ఈ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

## ఎప్‌స్టీన్ బతికే ఉన్నాడా- విస్తృతంగా కుట సిద్ధాంతాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 06:**


ప్రపంచ వ్యాప్తంగా తన ఫైళ్లతో ప్రకంపనలు సృష్టిస్తున్న లైంగిక నేరస్తుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌పై ఇప్పుడు కుట్ర సిద్ధాంతాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి. ప్రముఖులకు మైనర్ బాలికలను సరఫరా చేసిన ఆరోపణలతో జైలుపాలైన ఎప్‌స్టీన్ వాస్తవానికి న్యూయార్క్‌లోని జైలులో శిక్ష అనుభవిస్తుండగా, 2019, ఆగస్టు 10న ఆత్మహత్య చేసుకుని మరణించాడు.



## ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం

**పల్లె వెలుగు**

ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. సిరిసిల్లలోని బా బాజీ కాలనీవాసులతో భేటీ అయ్యారు. వారి సమస్యల పరిష్కారం కోసం చర్చించారు. సిరిసిల్లలో మరవ గ్గాలు నడవక ఎన్నో నేతన్నల సావుల జరుగు తుండేవన్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాత రూ. 3400 కోట్ల బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చారని, కార్మికులు రూ.16వేల నుంచి రూ.20 వేల వర కు సంపాదించుకోగలిగారన్నారు. రేవంత్‌రెడ్డి బ తుకమ్మ చీరలు బంద్ చేసి బతుకు తెరువు లే కుండా చేశాడన్నారు.



## జగన్ పరామర్శ యాత్ర -ఇద్దరి బలి



**అమరావతి: పల్లె వెలుగు**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేశ్ ని పరామర్శించేందుకు విజయవాడ ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే, ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురు చూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని జగన్ యాత్రలో ప్రాణాలు కోల్పోయారు.



## అండర్-19 ప్రపంచ కప్ విజేత భారత్

**పల్లె వెలుగు**

అండర్-19 ప్రపంచ కప్‌లో యువ భారత్ చరిత్ర సృష్టించింది. ఇవాళ(శుక్రవారం) జరిగిన తుది పోరులో ఇంగ్లాండ్ జట్టును టీమిండియా చిత్తుగా ఓడించి.. విశ్వ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 100 పరుగుల తేడాతో ఇంగ్లీష్ జట్టును ఓడించింది. దీంతో ఆరోసారి ప్రపంచ కప్‌ను యంగ్ ఇండియా ముద్దాడింది. హరారే వేదికగా జరిగిన ఈ టైటిల్ పోరులో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 14 ఏళ్ల చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ (175) విధ్వంసకరమైన బ్యాటింగ్ చేసి.. భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.

## హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ



**హైదరాబాద్ పల్లె వెలుగు:**

హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఎదురుదెబ్బ తగిలింది. తనపై నమోదైన క్రిమినల్ కేసులను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. 2023లో భూపాలపల్లిలో జరిగిన బహిరంగ సభలో తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ మీూా గండ్ర వెంకటరమణ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటిని రద్దు చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొన్న న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేస్తూ, తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

## ఎన్నికల నిబంధనలు పాటించాలి

### ●ఫ్లాగ్‌మార్చ్ చేస్తున్న పోలీసులు

**పల్లె వెలుగు:**

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఏసీపీ వెంకటస్వామి పేర్కొన్నారు. కరీంనగర్‌లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో నగరంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హుస్సైనీపురా, ఖాన్‌పురా, హౌసింగ్‌బోర్డు కాలనీ ప్రాంతాల్లో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

## కారు గుర్తుకు ఓటెయ్యాలి

**పల్లె వెలుగు**

రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆలేరులో శుక్రవారం 1 నుంచి 12 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆలేరులో శుక్రవారం 1 నుంచి 12 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డిను గద్దెదించాలన్నారు.

## నోబెల్‌కు ట్రంప్ అర్హుడు కారు పోలండ్ స్పీకర్ వ్యాఖ్యలు

**పల్లె వెలుగు**

పశ్చిమాసియాలో శాంతిని తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయాలని అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్, ఇజ్రేలీ స్పీకర్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతు ఇవ్వబోనని పోలిష్ స్పీకర్ వోడ్జిమీర్జ్ జర్‌జాస్టి ప్రకటించడం వివాదాస్పదమైంది. పశ్చిమాసియాలో శాంతిని తీసుకువచ్చేందుకు కృషిచేస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేయాలని అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్, ఇజ్రేలీ స్పీకర్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతు ఇవ్వబోనని పోలిష్ స్పీకర్ వోడ్జిమీర్జ్ జర్‌జాస్టి ప్రకటించడం వివాదాస్పదమైంది. ట్రంప్ నోబెల్ బహుమతికి అర్హుడు కారంటూ జర్‌జాస్టి పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన అమెరికా రాయబారి టామ్ రోస్ తమ అధ్యక్షుడిని అవమానించినందుకు పోలిస్ స్పీకర్‌ను బ్లాక్‌లిస్టులో పెడతామని హెచ్చరించారు.

## పొద్దుగాల తిట్టుడు- రాత్రిపోయి కాళ్లు మొక్కుడు'

**పల్లె వెలుగు**

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పొద్దుగాల ముఖ్యమంత్రిని తిట్టడం రాత్రి పోయి కాళ్లు మొక్కడం అలవాటైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చండూరు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కూసుకుంట్ల ప్రచారం నిర్వహించారు. కాళ్లు మొక్కడం అలవాటైందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో కూసుకుంట్ల ప్రచారం నిర్వహించారు. 4వ వార్డు ఇరిగి వెంకటమ్మ రామన్న, 5వ వార్డు గుండ్రెడ్డి మధుతో కలిసి మల్లన్న గుడి దగ్గర నుండి లేపాక్షి కాలనీ, రాజీవ్ కాలనీ, అంగడిపేట ఎల్లమ్మ గుడి దగ్గర వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం 3వ వార్డు సామ సుజాత యాదవ రెడ్డి.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



## విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయం: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

విశ్వబ్రాహ్మణుల సామాజిక, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని సెంట్రల్ ఆఫీస్‌లో చైర్మన్లు, డైరెక్టర్లు మరియు అబ్జర్వర్లతో కలిసి ఏర్పాటు చేసిన ప్రత్యేక 'వర్క్ షాప్' మీటింగ్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రణాళికాబద్ధంగా సంక్షేమ పథకాల అమలు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్పొరేషన్ ద్వారా అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా డైరెక్టర్లు, అబ్జర్వర్లు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యాన్ని ప్రోత్సహించేలా భవిష్యత్తు కార్యచరణపై ఈ వర్క్ షాప్‌లో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు: ఈ వర్క్ షాప్‌లో చైర్‌పర్సన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని తమ సూచనలను అందించారు: తాలబత్తుల సాయి, మోతడక వీరాచారి, కర్రి అప్పలస్వామి: (ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు). డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ: (మేనేజింగ్ డైరెక్టర్-వీణ). శ్రీనివాస్ రావు: (ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్). రమణ: (ఉలిందకొండ సింగిల్ విండో చైర్మన్). సుతారు రాఘవేంద్ర: (ప్రముఖ నాయకులు). కీలక చర్చలు. సమావేశంలో ప్రధానంగా కార్పొరేషన్ ద్వారా అందించే ఆర్థిక సాయం, రుణాల మంజూరు ప్రక్రియ మరియు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లపై చర్చించారు. విశ్వబ్రాహ్మణుల ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఎం.డి డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించడమే లక్ష్యంగా పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముందుకు సాగుతున్నారు. శుక్రవారం మాధవి నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే' (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమాన్ని నిర్వహించారు. వివరాల్లోకి వెళ్తే:(నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ప్రధానంగా భూ సమస్యలు, పెన్షన్లు, రేషన్ కార్డులు మరియు స్థానిక మౌలిక సదుపాయాలకు సంబంధించిన వినతులను ప్రజలు అందజేశారు. అధికారులకు ఆదేశాలు: ప్రజల నుంచి అర్జీలను



స్వీకరించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే సానుకూలంగా స్పందించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల మేరకు ప్రజా సమస్యలపై తక్షణమే విచారణ చేపట్టి, పరిష్కరించాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ



చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టాలను తీర్చడమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె పోస్టర్ విడుదల

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని కోరుతూ దేశవ్యాప్తంగా యావత్ కార్మిక వర్గం చేపట్టే ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో కలిసి ఐక్యంగా పాల్గొంటున్నామని తెలియజేస్తూ సమ్మె పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి. రమేష్ కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి ఏసురత్నం, ఏ నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్,సిఐటియు సీనియర్ నాయకులు తోట మద్దులు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి డి. లక్ష్మణ్,సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం,లు పాల్గొన్నారు.(అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమాన్లకు కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోర్స్ ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని తెలిపారు . ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని, యాజమాన్లు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమాన్ల కు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందని అన్నారు . యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని, కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని, కార్మికులను రోబోలుగా చిత్రికరించే ప్రయత్నం చేస్తుందని, ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 13 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా



దుర్మార్గమని అన్నారు . ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఎరువుల ధరలను తగ్గించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని,వడ్డీ లేకుండా బ్యాంకులలో రుణాలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కౌలు రైతులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, యావత్ కార్మిక వర్గం అంతా పాల్గొని కేంద్రం మెడలు వంచి కార్మిక వర్గం సత్తా చూపించేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## జిల్లా సమస్యల పై సీఎం చంద్రబాబు కు వినతిపత్రం సర్పించిన ఎంపీ నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను ఎంపీ బస్తిపాటి నాగరాజు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు...మీ భూమి మీ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి కార్యక్రమంలో భాగంగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల కు విచ్చేసిన సీఎం కు హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన ఎంపీ, ఈ మేరకు సమస్యల పై వినతి పత్రం సమర్పించారు.. జిల్లాలో సాగు, తాగు నీరందించే వేదవతి ప్రాజెక్టు ను త్వరగా నిర్మించాలని, అలాగే పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాలలో జల్ జీవన్ మిషన్ ను అమలు చేసి సురక్షితమైన తాగు నీటి ని అందించాలని, ఇక ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల మధ్య అంతర్ రాష్ట్ర కనెక్టివిటీని పెంచే కర్నూలు బళ్ళారి జాతీయ రహదారిని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని ఎంపీ నాగారాజు కోరారు.

## యూరియా పంపిణీపై రైతుల అసహనం

**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 6:**

బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంతజూటూరు గ్రామంలోని రైతు సేవా సహకార సంఘంలో జరుగుతున్న యూరియా పంపినిపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సొసైటీ పరిధిలో పెద్దదేవలాపురం,భోజనము,నారాయణాపురం,పరమటూరు,చిన్నదేవాలాపురం,లింగాపురం,గాలిచిన్నయ్యపాలెం,రామాపురం,బండిఆత్మకూరు గ్రామాలు ఉన్నాయి. 11గ్రామాల పరిధిలో ఉన్న ఈ సొసైటీ కి రబీ సీజన్లో పెద్ద ఎత్తున మార్కుఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నారు. యూరియా ఎప్పుడు సరఫరా చేస్తున్నారన్న విషయం రైతులకు ఏ మాత్రం కూడా బ్యాంకు సిబ్బంది తెలపడం లేదు. కనీసం గ్రామాలలో యూరియా పంపిణీ చేస్తున్నట్లు దండోరా కూడా వేయడం లేదని పలుగ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. పంపిణికి అప్పడికప్పుడు నిర్ణయాలు తీసుకొని పంపిణీ చేస్తున్నారని రైతులు విమర్శిస్తున్నారు. సొసైటీ పరిధిలో ని గ్రామాలకు కాకుండా ఇతర గ్రామాలలోని రైతులకు పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. సమయపాలన పాటించకుండా రాత్రి 9గంటల వరకు కూడా గుట్టుగా తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులకు యూరియా పంపిణీ చేస్తున్నట్లుగా భోగట్టా. ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు కూడా యూరియా విక్రస్తున్నారన్న ఆరోపణలు కూడా వినబడుతున్నాయి. యూరియా పంపిణీ పై ఆరోపణలు రావడంతో ఈ విషయం పై నంద్యాల సహకార బ్యాంకు జిల్లా అధికారులు శనివారం సంతజూటూరు సొసైటీ కి విచారణకు వచ్చే అవకాశం ఉంది.

## నాబార్డు సహకారంతో గ్రామీణాభివృద్ధికి బాటలు: ఎస్. రంగాపురం వాటర్‌షెడ్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కోట్ల, కలెక్టర్ రాజకుమారి



నాబార్డ్ సహకారంతో వాటర్ షెడ్ పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే,కోట్ల కలెక్టర్ రాజకుమారి ఘనియా

**పల్లె వెలుగు-ప్యాపిలి**

నాబార్డు ఆర్థిక సహకారంతో, ఎస్ఆర్ఈడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన ఎస్. రంగాపురం వాటర్‌షెడ్ ప్రాజెక్టు పనులకు శుక్రవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. అధికారిక లాంఛనం. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా, మరియు నాబార్డు డీడీఎం కే.ఆర్.డి. కార్తీక్ ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రాజెక్టును ప్రారంభించారు. భూమి పూజ అనంతరం, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు కలిసి సీబీపీ రిడ్జ్ ప్రాంతంలో వాటర్‌షెడ్ పనులకు పచ్చజెండా ఊపి శ్రీకారం చుట్టారు. బహుముఖ అభివృద్ధి కార్యక్రమాలు. ఈ సందర్భంగా కేవలం నీటి సంరక్షణ పనులే కాకుండా, సామాజిక అభివృద్ధిలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు: కలచట్ల వాటర్‌షెడ్ పరిధిలోని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి చెక్కుల పంపిణీచేశారు. హార్టికల్చర్ శాఖ సమన్వయంతో కూరగాయల విక్రయదారులకు 'ఎలక్ట్రిక్ కూరగాయల విక్రయ యంత్రాల' అందజేసి సాగునీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచేందుకు రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కిట్ల పంపిణీచేశారు.



సౌరశక్తితో బయో-రిసోర్స్ సెంటర్. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో-రిసోర్స్ సెంటర్ను ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక రైతులకు అవసరమైన కషాయాల తయారీ సులభతరం కానుంది. అలాగే, క్షేత్రస్థాయిలో డ్రోన్ ద్వారా మందుల పిచికారీ మరియు మొబైల్ డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థల ప్రదర్శన రైతులను విశేషంగా ఆకట్టుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఈడీ ఎన్జీవో ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి,ఎల్‌డీఎం, జిల్లా ఉద్యానవన అధికారి నాగరాజు,హెచ్ ఓ కల్యాణి, ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం మరియు నాబార్డు మధ్య ఉన్న సమన్వయం గ్రామీణ ప్రాంతాల్లో అద్భుతమైన మార్పును తీసుకువస్తుందని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్క సాగరం లక్ష్మిరెడ్డి, ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ,రాజా నారాయణమూర్తి,కాజా పీర్, బత్తుల రమేష్ రెడ్డి, సీమ సుధాకర్ రెడ్డి, సుదర్శన్, కొంగనపల్లి మధు,ప్రసాద్ రెడ్డి,బట్ట సత్యం,రాజశేఖర్,రాంమోహన్,నాగేంద్ర, వెంకటేష్,రమేష్, ప్రసాద్, ప్రతాప్ రెడ్డి,విశ్వనాధ్,గోపాల్,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ ప్రపంచాన్ని వణికిస్తున్న శక్తివంతం కృత్రిమ మేధ

**పల్లె వెలుగు**




ఇప్పుడు అందుబాటులో ఉన్న చాట్ జీపీటీ, గ్రోక్ తదితర ఏఐ టూల్స్ మనం ఇచ్చిన ఆదేసాల మేరకు సమాచారాలు, పరిష్కారాలూ అందిస్తాయి. కానీ ఈ ఆంథ్రోపిక్స్ కంపెనీ రూపొందిస్తున్న ఏఐ టూల్ మాత్రం, మన ఆదేశాలతో పనిలేకుండానే, మన పనులన్నీ భయం కాక మరి ఇంకేంటి? ఇప్పటికే ఏఐ దెబ్బకు సాఫ్ట్ వేర్ కంపెనీల్లో ఉద్యోగులకు ఉవాసన పలికి ఆ స్థానాలను ఏఐ తో భర్తీ చేస్తున్నారు.

## కాఫీని అధికంగా తాగితే ఏం జరుగుతుంది ఎవరు తాగకూడదు

**పల్లె వెలుగు**

చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. అలసట నుండి బయటపడడానికి, శరీరానికి ఉత్తేజాన్ని ఇవ్వడానికి కాఫీ ఎంతో సహాయపడుతుంది. కాఫీని తాగడం వల్ల ఒత్తిడి తగ్గి చేసే పనిపై ఏకాగ్రత పెరుగుతుంది. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఇలా అనేక రకాలుగా కాఫీ మనకు మేలు చేస్తుందని చెప్పవచ్చు. అయితే కాఫీని తీసుకోవడం వల్ల కొన్ని అనారోగ్య కాఫీ తాగడం వల్ల గుండె దడ ఎక్కువయ్యే అవకాశం ఉందని ఇది ఆందోళన స్థాయిలను పెంచుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

# శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాలలో న్యూరోస్పార్క్2 కే26






**నంద్యాల ఫిబ్రవరి 06 (పల్లె వెలుగు ):**
నంద్యాల జిల్లాలోని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్)లో న్యూరోస్పార్క్2ఖ26 కార్యక్రమాన్ని ఫిబ్రవరి 6, 2026న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐడియాథాన్, హ్యాకథాన్ మరియు స్టార్టప్ పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. "ఇగ్నైట్ ది పవర్ ఆఫ్ యువర్ బ్రెయిన్" అనే నినాదంతో ఈ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీ.టెక్, ఎం.టెక్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. న్యూరోస్పార్క్2 కే 26లో ఏఐ ఆధారిత గ్లోబల్ సమస్యల పరిష్కారాలు, అగ్రిటెక్ గ్రామీణ ఆవిష్కరణలు, హెల్త్‌టెక్ & బయో ఇన్నోవేషన్, స్మార్ట్ సిటీస్, క్లిన్ ఎనర్జీ సస్టెయినబిలిటీ, ఎడ్‌టెక్ & స్కిల్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, ఐఓటీ & ఎంబెడెడ్ సిస్టమ్స్, సోషల్ ఇంపాక్ట్ టెక్నాలజీ వంటి అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. న్యూరోస్పార్క్ కోఆర్డినేటర్‌గా డా. ఎన్. ప్రవీణ్ కుమార్, స్టార్టప్ కోఆర్డినేటర్‌గా డా. కె. రాజ్ కుమార్ సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విశేష ఉత్సాహాన్ని నింపింది. జ్యూరీ సభ్యులు. డా. ఎన్. వెంకటేష్ నాయక్ అసోసియేట్ ప్రొఫెసర్ డేటా సైన్స్ విభాగం పి. లావణ్య అసిస్టెంట్ ప్రొఫెసర్బేసిక్ సైన్స్ విభాగం. పి. భాస్కర్ అసోసియేట్ ప్రొఫెసర్కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం. జ్యూరీ సభ్యులు మొత్తం ఆలోచనల నుండి టాప్-10 ఆలోచనలను ఎంపిక చేశారు మరియు పాల్గొనేవారికి వారి ఆలోచనలను ఆచరణాత్మకంగా ఎలా అమలు చేయాలో కూడా సూచించారు. ఈ విధమైన కార్యక్రమాలు విద్యార్థులలో నూతన ఆలోచనలు, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# రైతే రాజు రాజముద్రే భరోసా: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





**మొదటి పేజీ తరువాయి...**
మాట్లాడుతూ, గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టాలతో రైతులను భయపెట్టిందని, నేడు చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టగానే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు ఆస్తి హక్కు కల్పించారని కొనియాడారు. పాస్‌బుక్కులపై ముఖ్యమంత్రి ఫోటో కంటే రైతుల ఫోటోలే ఉండాలని భావించే గొప్ప వ్యక్తిత్వం మన సీఎం గారిదని పేర్కొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రాయలసీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యతను ఎన్డీయే ప్రభుత్వం తీసుకుందని, కేవలం ఏడాదిలోనే రూ. 3,860 కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశామని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, పాస్‌బుక్ అనేది రైతులకు ఒక 'కరెన్సీ' లాంటిదని, దానికి విలువనిచ్చింది తమ ప్రభుత్వమేనన్నారు. మార్చిలో ముకేష్ అంబానీ రాకతో కర్నూలు జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. **ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి వరాలు:** స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు విజ్ఞప్తులపై స్పందిస్తూ ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారు: హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్: రూ. 15 కోట్లతో ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. దీనివల్ల 2000 మంది చేనేత కార్మికులకు ఉపాధి. సాగునీటి ప్రాజెక్టులు: పులికనుమ రిజర్వాయర్ సామర్థ్యం పెంపు, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం మరమ్మతుల కోసం రూ. 44 కోట్లు తక్షణ విడుదల. మౌలిక సదుపాయాలు: రూ. 138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణం, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు. సామాజిక భరోసా: బుడగ జంగాల సామాజిక వర్గానికి ఎస్సీ హోదా దక్కే వరకు అండగా ఉంటామని, రిజర్వేషన్లు మినహా అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. **కలుగొట్లలో పండుగ వాతావరణం.** ముఖ్యమంత్రి పర్యటనతో కలుగొట్ల గ్రామం జనసందోహంతో నిండిపోయింది. తమ భూములకు రాజముద్రతో కూడిన పాస్‌బుక్కులు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతు నడిపన్న మాట్లాడుతూ.. "గతంలో పాస్‌బుక్కులపై నాయకుల ఫోటోలు చూసి భయపడ్డాం, కానీ ఇప్పుడు రాజముద్రతో కూడిన పుస్తకాలు మా ఆస్తికి భరోసానిస్తున్నాయి" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఐజి కోయ ప్రవీణ్ మరియు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మీ కోసం నేను ఇంకా ఏమి చేయగలను.

# శాంతిరామ్ ఇంజినీరింగ్ ఏఐ యుగంలో ఉపాధి అవకాశాలు పై అవగాహన




**నంద్యాల బ్యూరో. ఫిబ్రవరి 06 పల్లె వెలుగు**
శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాల లో ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ ఆధ్వర్యంలో, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం సహకారంతో 6 ఫిబ్రవరి 2026న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 హీయిస్ ప్రీ-సమ్మిట్ ఎంగేజ్‌మెంట్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిస్ భవ్నా బత్రా, వైస్ ప్రెసిడెంట్ పీపుల్, గ్లోబల్ హాజరై, " ఏఐ యుగంలో ఉపాధి అవకాశాలు: విజయానికి అవసరమైన నైపుణ్యాలు మరియు దృక్పథాలు" అనే అంశంపై అత్యంత ఆసక్తికరమైన మరియు విజ్ఞానవంతమైన ప్రసంగం అందించారు. తన ప్రసంగంలో ఆమె, కృత్రిమ మేధ ఆధారిత ఉద్యోగ ప్రపంచంలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు, నిరంతర అభ్యాసం, అనుకూలత, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్య పరిష్కార సామర్థ్యం, మరియు నాయకత్వ లక్షణాలు వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని, సందేహాలను నివృత్తి చేసుకుంటూ చురుకైన పరస్పర చర్యతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సెషన్ విద్యార్థులకు భవిష్యత్ కెరీర్ దిశపై స్పష్టతను మరియు ప్రేరణను అందించింది. ఈ కార్యక్రమం విజయవంతంగా, జ్ఞానవంతంగా సాగి, విద్యార్థులలో ఏఐ ఆధారిత ఉద్యోగ అవకాశాలపై అవగాహనను పెంపొందించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన కాలేజ్ యాజమాన్యం, అధ్యాపకులు, వాలంటీర్లు మరియు విద్యార్థి సభ్యులకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాల ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్‌పై కార్యాచరణ సమావేశం విజయవంతం



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
నంద్యాల ముస్లిం జేఏసీ తరఫున స్థానిక క్రాంతి రేఖ గ్రంథాలయంలో "ఎస్ఐఆర్" (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కన్వీనర్ అబ్దుల్లా మౌలానా, గౌరవ అధ్యక్షులు ఎస్ఎండి అబులైస్, ఎస్ అబ్దుల్ సమద్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో చాంద్ బాడా కౌన్సిలర్ తమిమ్ అన్సారి, జమతుల్ వులేమా ట్రస్ట్ అధ్యక్షులు మౌలానా హాది, దబ్ర మస్జిద్ పేషిమామ్ మౌలానా రహమతుల్లా, సిపిఐ బాబా ఫక్రుద్దీన్, ఎస్డిపీఐ ఎజాజ్ హుస్సేన్, జమాతే ఇస్లామి జిక్రియ, సున్ని జమాత్ మోయిన్ సాహెబ్, కాంగ్రెస్ మస్తాన్, ముస్లిం జేఏసీ మీడియా సెక్రెటరీ ఉస్మాన్, ఏఐఎంఐఎం అయూబ్, సమీర్, వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా అన్సర్, ఆల్ మెవ ఏపీ నంద్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ మహమ్మద్ గౌస్, గౌరవ అధ్యక్షులు మొహమ్మద్ సలీం, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ నబిరసూల్, ఆయిటా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజ్ జమ, ఇర్ఫాన్, సలీం నగర్ పీస్ ఫౌండేషన్ అధ్యక్షులు సమీవుల్లా, సెక్రెటరీ నూర్, జకిఉల్లా, కాంట్రాక్టర్ అబ్దుల్లా, ముస్లిం హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు కరాటే మాబ్బాష, షుకూర్ ముస్లిం జేఏసీ యూత్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో సభ్యులు ఎస్ఐఆర్ ప్రక్రియపై చర్చించి, ఈ ప్రక్రియ ద్వారా ముస్లిం మైనారిటీలు మరియు ఇతర వర్గాల ఓట్లు తొలగించబడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయని, దీనిని వ్యతిరేకించాలని నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎస్ఐఆర్ అధికారికంగా అమలు కానప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆందోళనలు ఉన్నాయి. దీనిని ప్రభుత్వం వ్యతిరేకించాలని, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రాలు ఇప్పటికే వ్యతిరేకిస్తున్నట్లు చర్చించారు. సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలు: 1.రంజాన్ ముందు ఎస్ఐఆర్ గురించి పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయాలి. ఈ ప్రక్రియ ద్వారా మైనారిటీ ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇతర రాష్ట్రాల మాదిరి వ్యతిరేకించాలి. 2.ప్రజలు తమ వ్యక్తిగత మరియు కుటుంబ ఓట్లను సరిచూసుకోవడానికి ఒక నమూనా వీడియోను వైరల్ చేయాలి. 3.నంద్యాలలోని అన్ని మస్జిద్‌లలో ఎస్ఐఆర్ గురించిన సమాచారాన్ని స్టెప్ బై స్టెప్ సూచిస్తూ, గత పోలింగ్ బూత్ నంబర్లు మరియు ప్రస్తుత మార్పులను సూచిస్తూ పోస్టర్లు తయారుచేసి అతికించాలి. 4.మస్జిద్ వారి జమాత్‌లు, స్థానిక యువకుల సహకారంతో ఓటు లేని వారికి ఓటు నమోదు చేయించడంలో బూత్ లెవల్ ఆఫీసర్లతో (బీఎల్ఓ) సహకరించాలి. 5.ఇల్లు మారినవారు గత పోలింగ్ బూత్ ప్రాంత బీఎల్ఓను కలిసి తమ ఓటు హక్కును కాపాడుకోవాలి. ఈ తీర్మానాలు ప్రజలకు ఓటు హక్కు గురించి అవగాహన కల్పించడం మరియు సరైన ప్రక్రియలు అనుసరించడం లక్ష్యంగా ఉన్నాయి. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సమావేశం సూచించింది.

# ముఖ్యమంత్రి పర్యటనలో పటిష్ట భద్రత: క్షేత్రస్థాయిలో డిఐజి, ఎస్పీల పర్యవేక్షణ



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన 'మీ భూమి -మీ హక్కు' పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యవేక్షించారు. ముఖ్య విశేషాలు: పటిష్ట బందోబస్తు: ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా పాటించాలని, విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఐజి మరియు ఎస్పీలు ఈ సందర్భంగా ఆదేశించారు. ఘన స్వాగతం: కలుగొట్ల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. క్షేత్రస్థాయి తనిఖీలు: సభా ప్రాంగణం, హెలిప్యాడ్ మరియు పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు హాజరైనప్పటికీ, పోలీసుల సమన్వయంతో పర్యటన విజయవంతంగా, ప్రశాంతంగా ముగిసింది.

పల్లె వెలుగు
శనివారం 07-02-2026

## తిక్క స్వామి ఉరుసు మహోత్సవానికి హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
నంద్యాల పట్టణం సాయిబాబా నగర్ లోని తిక్క స్వామి దర్గా ఉరుసు మహోత్సవంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గత 75 సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో కుల మతాలకతీతంగా నంద్యాల మరియు చుట్టుపక్కల ప్రాంతంలో వారు విశేషంగా తిక్క స్వామి వారి దర్గాను దర్శించుకుని ఉరుసు మహోత్సవంలో వేలాదిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నారు. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కౌన్సిలర్ కృష్ణమోహన్ , 24 వ వార్డు ఇన్చార్జి రహంతుల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూలు ఆజాద్, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధిఅనిల్ అమృతరాజ్, జలిల్,మా బాషా,శ్రీను, అడ్వకేట్ పునీత్ కుమార్,కరీం ఖాన్, నవ్యాంధ్ర రాష్ట్ర వైసీపీ అధ్యక్షుడు కబీర్,సుబ్బమ్మ మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 6:
బండిఆత్మకూరు లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు.గత ఏడాది ఆగస్టు నెలలో నంద్యాల కంటి వైద్య నిపుణులు వేణుగోపాల్ పాఠశాలలో ప్రత్యేకంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.పోషక ఆహారం లోపం కారణంగానే పిల్లలకు కంటి చూపులో సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈ మేరకు అర్హులైన 47 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠాశాల ప్రిన్సిపాల్ ఆబుదుర్ రాఫీ ఎమ్ ఎల్ హెచ్ వో బాలసుబ్బమ్మ,ఏ ఎన్ ఎమ్ పుష్పలత,ఆశ వర్కర్లు లక్ష్మీదేవి,అరుణ,నాగలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులను పంపిణీ చేసిన కోసిగి దొర





కోసిగి, ఫిబ్రవరి -06 (పల్లెవేలుగు):
క్రీడాకారులకు మండల కేంద్రంలో శుక్రవారం సుందర్ రాజ్ దొర క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ముందుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుందర్ రాజ్ దోరు ను జై భీమ్ టీం పెద్దలు వార్డ్ మెంబర్ ఈరన్న, దుర్గప్ప, నరసింహులు, శాల్వ, పూలమాలతో సన్మానించారు.సుందర్ రాజ్ దోర మాట్లాడుతూ క్రీడా కారులను ప్రోత్సహించేందుకు వారి నైపుణ్యాలను గుర్తించేందుకై క్రీడా దిస్తులను పంపిణీ చేయడం జరిగిందని వారు అన్నారు. క్రీడల్లో మంచి పేరు తీసుకురావాలని దొర ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ కబ్బడి టీంకు, మరియు సిద్ధప్పపాలెం జై భీమ్ క్రికెట్ టీం కు జెర్సీ, లోయర్స్ దాదాపు 30 మందికి సొంత ఖర్చులతో సుందర్ రాజు దొర క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపురం ఆంజనేయులు, వేమారెడ్డి, బొంబాయి బాబు, వార్డ్ మెంబర్ ఈరన్న, దుర్గప్ప, నరసింహులు, యువ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: ఎంపీపీ







మహానంది, పల్లె వెలుగు
విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం పుట్టుపల్లె, శ్రీనగరం,అబ్బీపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను ఆమె తనిఖీ చేశారు.అనంతరం భోజనం, గుడ్లు, రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు,విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.తరగతి గదుల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా బోధించేటట్టు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు.

# రాయలసీమ ద్రోహి జగన్ అభివృద్ధి చేసింది ఒక్క టీడీపీనే

-మంత్రుల ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో
గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం, తిరుమల లడ్డు కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికే వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బి.సి. జనార్ధన్ రెడ్డి మరియు నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. సీమ ప్రాజెక్టుల పితామహుడు ఎన్టీఆర్ అని రాయలసీమ కరువు తీర్చడానికి తెలుగు గంగ, ఎస్ఆర్.బిసి వంటి భారీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత స్వర్గీయ ఎన్టీఆర్దేనని గుర్తు చేశారు. 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు హయాంలో రూ. 12,000 కోట్లు ఖర్చు చేసి జిల్లాలోని అన్ని చెరువులకు నీరు అందించామని, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా 13 పంపులను ప్రారంభించి రైతులకు అండగా నిలిచామని తెలిపారు. అనుమతులు లేని ప్రాజెక్టులతో దోపిడీ. "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా ప్రారంభించి, కేవలం మట్టి పనుల పేరుతో జగన్ తన అనుచరుల జేబులు నింపుకున్నారని. అనుమతులు లేనందున ఎన్.జిటీ జరిమానా వేసినా, అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదు?" అని నిలదీశారు. అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం 5 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన రిపేర్ చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదని . వైసీపీ ఐదేళ్లలో కేవలం రూ. 2,000 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ. 8,000 కోట్లు కేటాయించిందని పేర్కొన్నారు. 'యువగళం' పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వేల ఎకరాల్లో సోలార్ ప్రాజెక్టులు, పరిశ్రమలు తీసుకొస్తున్నామని వెల్లడించారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే, అసెంబ్లీకి వచ్చి సీమ అభివృద్ధిపై చర్చకు రావాలని మంత్రులు సవాల్ విసిరారు. లడ్డు వివాదం నుండి తప్పించుకోవడానికే 'చలో పోతిరెడ్డిపాడు' తిరుమల లడ్డు అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక, దాన్ని పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఇప్పుడు 'చలో పోతిరెడ్డిపాడు' వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని మంత్రులు ఎద్దేవా చేశారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని మంత్రి ఫరూక్ విమర్శించారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైసీపీ నేతలకు లేదని, రాబోయే రోజుల్లో ఆ పార్టీకి మనుగడ ఉండదని వారు స్పష్టం చేశారు.

# మామిడి పండ్ల మార్కెట్ ను ప్రారంభం చేస్తున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల



-మాట్లాడుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల



-మామిడి రైతులకు మహర్దశ పొద్దోడిలో మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల
రైతు ముంగిటకే మార్కెట్ సౌకర్యం..దళారీ వ్యవస్థకు చెక్
-రైతులకు గిట్టుబాటు ధరపై హామీ
-"మామిడి తోటల్లో సిరుల పంట.

పల్లె వెలుగు -ప్యాపిలి
రైతులకు న్యాయమైన ధర కల్పించడం. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని పొద్దోడి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ మార్కెట్ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. దళారీల ప్రమేయం లేకుండా రైతులు తమ ఉత్పత్తులను నేరుగా మార్కెట్లో విక్రయించుకోవడం ద్వారా న్యాయమైన ధరలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. స్థానిక మామిడి రైతులకు రవాణా భారం తగ్గి, ఈ మార్కెట్ ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. వ్యవసాయోత్పత్తులకు గిరాకీ పెంచేలా మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మామిడి సాగు రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్క సాగర్ం లక్ష్మిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా రేణుక, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, ఖాజాపీర్, రమేష్ రెడ్డి, సుదర్శన్, సీమ సుధాకర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,పుల్లారెడ్డి, కొంగనపల్లి మధు, తాసిల్దార్ భారతి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పిఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి, బట్ట సత్యం, రాజశేఖర్, రామిరెడ్డి, ప్రిన్సిపల్ మధు, నారాయణ,కదిరప్ప, రవి, పరమేశ, సుధాకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తన సరఫరాలో ఇబ్బందులు కలగకూడదు:ఏపీ ఎస్ ఎస్ సి డి ఎస్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి



పల్లె వెలుగు -డోన్
రైతులకు విత్తన సరఫరాలో ఇబ్బందులు కలగకూడదని ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం విజయవాడలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో విత్తన సరఫరాదారులతో కీలక సమావేశం నిర్వహించారు. రానున్న సాగు సీజన్ను దృష్టిలో ఉంచుకుని రైతులకు విత్తనాల పంపిణీలో ఎటువంటి జాప్యం, ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను, సరఫరాదారులను ఆదేశించారు. వచ్చే సీజన్లో రైతులకు అవసరమైన విత్తనాలను సకాలంలో సిద్ధం చేయాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ప్రభుత్వం నుండి విత్తన సరఫరాదారులకు అందాల్సిన పాత బకాయిల అంశంపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. బకాయిల చెల్లింపు ప్రక్రియపై సానుకూలంగా స్పందిస్తూ, సప్లయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన హామీ ఇచ్చారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సప్లయర్లు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో విత్తన కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ సీడ్స్ ఉన్నతాధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ విత్తన సరఫరాదారులు పాల్గొన్నారు.

# శ్రీశైల మహా క్షేత్రంలో జరిగిన హుండీల లెక్కింపు







-శ్రీశైల మల్లన్న హుండీల లెక్కింపు

పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైల మహా క్షేత్రంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,76,22,452/- నగదు రాబడిగా లభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 25 రోజులలో సమర్పించడం జరిగింది. ఇందులో ఉభయ దేవాలయాల హుండీల ద్వారా 3,73,32,470/-లు మరియు అన్న ప్రసాదవితరణ హుండీల ద్వారా రూ. 2,89,982లు లభించాయి. కాగా అప్రైజర్ హాజరు కాని కారణంగా బంగారు, వెండి లెక్కించబడలేదు. అదేవిధంగా 526 యుఎస్ఏ డాలర్లు, 84 సింగపూర్ డాలర్లు, 140 కెనడా డాలర్లు, 10 - ఆస్ట్రేలియా డాలర్లు, 10 ఈరోస్, 55 - ఇంగ్లాండు ఫౌండ్స్, 28 - మలేషియా రింగిట్స్, 10 - సౌదీరియాల్స్, 800 - ఓమన్ బైసా, 1435యు.ఎ.ఇ దిర్హామ్స్ ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలువిభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-

కొలిమిగుండ్ల మండలం స్థానిక కార్యాలయం నందు ముఖ్య లీడర్ల సమావేశంలో ముఖ్యఅతిథిగా నంద్యాల జిల్లా సెక్రెటరీ పి సుంకయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మికులందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 నవంబర్ 21 న ఈ 4 లేబర్ కోడ్ కొత్త చట్టాలను విధానాలను రద్దు చేయాలని, ఆశ, అంగన్వాడి , స్కూల్ స్కావెంజర్స్ (ఆయాలు) మిడ్ డే మీల్స్ ,ఆటో వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, అమాలీలు ,మరియు మున్సిపల్ వర్కర్స్ , మెడికల్ వర్కర్స్,ఇతర రంగాల కార్మికులు పని చేస్తున్న ప్రతి ఒక్కరు కూడా స్వాతంత్రానికి పూర్వమే 44 కార్మిక చట్టాలను సాధించుకున్నాము. కానీ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి మిగిలిన వాటిని 4 లేబర్ కొడు చట్టాలుగా తీసుకువచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ,వ్యవసాయ కార్మిక సంఘాలు, అందరూ ఒకటే వచ్చి సమ్మె చేయాలని మాట్లాడినారు. కావున ఫిబ్రవరి 12 న అన్ని మండల కేంద్రాల్లో, కార్మిక సంఘాలు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని మాట్లాడినారు.. ఈ కార్యక్రమంలో , బనగానపల్లె నియోజకవర్గం కార్యదర్శి కుళాయి స్వామి, కొలిమిగుండ్ల పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ, రైతు సంఘం అధ్యక్షుడు వినయ్, ఆశా వర్కర్ సభ్యురాలు లక్ష్మీదేవి, కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు వడ్డే మహేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంటి, ఉపాధ్యక్షుడు శ్రీరంగ, ఆటో యూనియన్ సెక్రటరీ కంబగిరి, సహాయక సెక్రటరీ




నాగరాజు, కిషోర్, సుబ్రహ్మణ్యం ఆచారి, ఆంజనేయులు,భవన నిర్మాణ కార్మిక సభ్యులు జీవయ్య, కంబగిరి, డ్రైవర్ యూనియన్ సభ్యులు శేఖర్, స్కూల్ స్కావెంజర్స్ కుమారి, సూరమ్మ, పారిశుద్ధ్య కార్మికులు జక్లేరు, మొదలకు కార్మిక సంఘం నాయకులు సభ్యులు పాల్గొనడం జరిగినది.

# డి కొట్టాల గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం






రుద్రవరం.పల్లె వెలుగు:

మండలం లోని డి కొట్టాల గ్రామంలో మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మరియు వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు హేమ సుందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ వరి పంటలో యాజమాన్య పద్ధతుల గురించి వివరిస్తూ రైతులు విచక్షణ రహితంగా పురుగుమందులు వాడడం వలన ఖర్చు పెరగడమే కాకుండా పురుగులలో రోగనిరోధక శక్తి పెరగకుండా ఉండేందుకుగాను మొదట్లో తక్కువ డోస్ తో మొదలుపెట్టి పురుగు ఉధృతుని బట్టి మందులు మార్చి స్ప్రే చేయడం వలన కంట్రోల్ చేయవచ్చు అని తెలిపారు. నీటి వసతి ఉన్న రైతులు ఆరుతడి పంటలు వేసుకోవడం వలన మంచి లాభాలు పొందవచ్చని రైతులకు సూచించారు. రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి హేమ సుందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా తమ పొలంలో భూసార పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాలు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడడం వలన నేల చౌడుబారకుండా ఉంటుందని తెలిపారు. రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడటం వలన భూమి చౌడువారడంతో పాటు దిగుబడులు తగ్గి పెట్టుబడి పెరిగి రైతుకు నష్టం వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వరి పంటలో యూరియా అధికంగా వాడకుండా సిఫారసు మేరకు వాడడం వలన పురుగులు తెగులు బెడద లేకుండా ఉంటుందని తెలిపారు. నత్రజని బదులు నా నో యూరియా ఎకరాకు 500 ఎంఎల్ పైపాటుగా స్ప్రే చేసుకోవడం వలన మంచి ఫలితాలు ఉంటాయని రైతులకు సూచించారు. హృదయపూర్వక మండల వ్యవసాయ అధికారి సుమతిమాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలను రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా పట్టణంలో చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే రైతులే స్వయంగా ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా తమ పంటలను-ఇూూ×మీ 2.0 అనే యాప్ ద్వారా పంట నమోదు మరియు వాటి వివరాలు చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, పహిమ తబస్సుమ్. గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్,శ్రీకాంత్, భాష మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్



-25 మంది చెంచు మహిళలకు చీరల పంపిణీ-డా. మనోరంజన్ ప్రతాప్.



రుద్రవరం. పల్లె వెలుగు :

ఆయన మూగజీవాల పట్ల ఆప్యాయత కలిగి ఉండడమే కాకుండా ఎన్నో మూగజీవాలను తన హస్తవాసితో వైద్య సేవలు అందించి ప్రాణం పోశారు. మనుషుల పట్ల కూడా ఆదరాభిమానాలతో పాటు మానవత్వం చూపుతూ 25 మంది చెంచు మహిళలకు చీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. రుద్రవరం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు గా పనిచేస్తున్న డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ రుద్రవరం మండలంలోని చిన్నయ్య స్వామి చెంచుగూడెంలో చెంచు మహిళలకు తన వంతు సహాయంగా తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం 25 మంది చెంచు మహిళలకు చీరలు పంపిణీ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ భార్య స్వరూపారాణి, తల్లి సరోజనమ్మ పాల్గొన్నారు.

# తెలుగు గంగ మెయిల్ కెనాల్ కు గండి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 6:

వెలుగోడు తెలుగు గంగ ప్రధాన కాలువకు శుక్రవారం సాయంత్రం గండి పడింది. మండల పరిధిలో ఉన్న గాలి చెన్నై పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న మద్దిలేరు కాలువ వద్ద ఉన్న తెలుగు గంగ ప్రధాన కాల్వకు సంబంధించి 4,5 బ్లాకుల మధ్య ఉన్న స్లూయిస్ వద్ద ఎడమ పక్కన పెద్ద గండి ఏర్పడింది. దీనివల్ల మద్దిలేరు వాగు ద్వారా వచ్చే నీరంతా కాలువలో కలుస్తూ ఉంది. మద్దిలేటి వాగు ద్వారా నీరు అధికం కావడంతో ఎడమ గట్టు కు గండి పడిందని తెలుస్తోంది. కాలువలోని నీరంతా స్లూయిస్ ద్వారా వెనక్కి వెళ్లి తిరిగి అండర్ టన్నెల్ ద్వారా కాలువలోకి కలుస్తు ఉంది. ఈ సమాచారం తెలిసిన వెంటనే కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, తెలుగంగ కాలువ డిస్ట్రిబ్యూటరీ వైస్ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జి కంచర్ల లింగారెడ్డి, తెలుగ గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శంకర్ రెడ్డి, డి ఇ నవజీవన్ రెడ్డి, ఏఈ నాయక్ ఇక్కడికి చేరుకొని గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. తెలుగంగ కాలువకు 10 కిలోమీటర్ల దూరం వద్ద గండి ఏర్పడిందని, కాలువలో నీటి సామర్థ్యాన్ని తగ్గించి కాలువకు మరమ్మత్తులు చేస్తారని, దీనివల్ల రైతులు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని బన్నురు రామలింగారెడ్డి పేర్కొన్నారు. ఈ విషయాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని చెప్పారు. రైతులు ఇబ్బంది పడకుండా యుద్ధప్రాతిపదికన కాలువకు గండి ఏర్పడిన చోట మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే చెప్పారని బన్నూరు రామలింగారెడ్డి వివరించారు.

# స్వాతి నక్షత్రం స్వామి కి ప్రత్యేక అభిషేకం



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణం తెలుగు పేటలోని శ్రీ ఘణ మద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో స్వాతి నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఫిబ్రవరి నెల 8వ తేదీ ఆదివారం రోజున శ్రీ నృసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం ఆలయంలో అర్చకులు మూలమూర్తి శ్రీ మద్దులేటి లక్ష్మీ నృసింహ స్వామి వారికి పంచామృత అభిషేకం, స్నపన తిరుమంజనం నిర్వహిస్తారని తెలిపారు. తదుపరి స్వాతి నక్షత్రం పూజా దాతల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు నైవేద్య ప్రసాదం వితరణ చేస్తారని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని అభిషేకం తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

# వీధి కుక్కలను అరికట్టాలని కోరుతూ కమిషనర్ కు వినతిపత్రం



ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 6 పల్లె వెలుగు

ఆళ్లగడ్డ పట్టణం లో వీధి కుక్కల బెడదను వెంటనే అరికట్టాలని అరికట్టాలని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ టౌన్ లో వీధి కుక్కల బెడదను అరికట్టాలని కోరుతూ కమిషనర్ కిషోర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. రోడ్డుపై, స్కూల్ కి వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు కుక్కలు ఖర్చు గాయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటి వల్ల రాబిస్ వ్యాధి సోకి ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వీధి కుక్కల వల్ల ఆళ్లగడ్డ టౌన్ ప్రజలు రోడ్ల మీద తిరగాలంటేనే ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని తిరగవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని బాధిత తల్లిదండ్రులు జనసేన పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారనీ ఆయన తెలిపారు. కమిషనర్ మున్సిపల్ చైర్మన్ వెంటనే చర్యలు తీసుకొని వీధి కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలన్నారు. వీది కుక్కల సమస్యల గురించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, మైలారు శ్రీరాములు, కొండపేట వీరయ్య, బావికాడ గుర్రప్ప, దూలం చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## స్పెల్ బి పోటీలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం




**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 6 :**
విజయవాడలో రాష్ట్ర స్థాయిలో జరిగిన స్పెల్ బి పోటీలలో రాష్ట్రస్థాయిలో బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలకు చెందిన అర్చన తృతీయ స్థానం సాధించింది. బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్చన జోనల్ స్థాయిలో జనవరి 22వ తేదీన జరిగిన స్పెల్బీ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. జనవరి 31న రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీలలో అర్చన తృతీయ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా శనివారం ఆదర్శ పాఠశాలలో జరిగిన ఒక సమావేశంలో అర్చనను అభినందించడంతోపాటు దీనికి కృషి చేసిన గైడ్ టీచర్లు ఇలియాస్, నూర్జహాన్,అనురాధలను ప్రిన్సిపల్ ఆబ్దుర్ రఫీ అభినందించారు.

## గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన: శక్తి టీం



**మహానంది, పల్లె వెలుగు**
గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని నంద్యాల శక్తి టీం సభ్యులు తెలిపారు. శుక్రవారం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గుడ్ బ్యాడ్ టచ్ లతోపాటు,112 గురించి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులు ఏవైనా తినే వస్తువులు ఇస్తే తీసుకోవద్దన్నారు. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు డిఎన్ ప్రసాద్, మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ వీర విజయ్ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి మంచు మనోజ్ దంపతులు రాక



**దొర్నిపాడు ఫిబ్రవరి 6 పల్లెవెలుగు న్యూస్**
నంద్యాల జిల్లా దొర్నిపాడు మండల కేంద్రం లో శ్రీ.వీరవిజయ. ఫంక్షన్ హాల్ ప్రారంభా నికి మంచు మనోజ్ ,భూమా మౌనిక రెడ్డి, భూమ జగత్ విఖ్యాత్ రెడ్డిలు వస్తున్నట్లు రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు భూమా సంతోష్ రెడ్డి తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీసోమవారం 3.గం లకు మంచు మనోజ్ భూమా మౌనిక దంపతులు ప్రారంభిస్తారని తెలిపారు,తహసీల్దార్ కార్యాలయం సమీపం లో యస్. వి. వి ఫంక్షన్ హాల్ 9.ఎ సి. గదులతో సువిశాలామైన కళ్యాణ మండపం. భోజన శాల వాహనాలకు అతి పెద్ద పార్కింగ్. తో అదునాతనంగా యస్. వి. వి. ఫంక్షన్ హాల్ నిర్మితమైంది అన్నారు ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభం లో ముందస్తూ గా సత్యనారాయణ వ్రతం. పురోహితులు ఇంద్రకంటి లక్ష్మీకాంత శర్మ , శశికాంత్ శర్మ,వేద పండితులతో నిర్వహించామన్నారు, వ్రత కార్యక్రమానికి నంద్యాల విజయ మిల్క్ డైరీ చైర్మన్ ఎస్.వి. జగన్మోహన్ రెడ్డి హాజరై మాజీ మిల్క్ డైరీ చైర్మన్ భూమా నారాయణరెడ్డి ఆశీస్సులు అందుకున్నారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షు డు భూమా బ్రమ్మనంద రెడ్డి.చిక్కెపల్లి రామకృష్ణ రెడ్డి. బి వి రామి రెడ్డి. గంగవరం కృష్ణ రెడ్డి మండల ప్రజలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమం రైతులకు రాజముద్ర పట్టాదార్ పాసుబుక్‌ల పంపిణీ

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 6**
పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లి పంచాయతీ పరిధిలోని దమ్మనపల్లి గ్రామ సచివాలయంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదార్ పాసుబుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, పోరుమామిళ్ల మండలం తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే బద్వేల్ టీడీపీ, కూటమి నాయకులు, టీడీపీ ఉపాధ్యక్షుడు సీత వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకుడు బ్రహ్మయ్య, దమ్మనపల్లి పంచాయతీ సర్పంచ్ సత్యరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ,



భూమి హక్కుల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. భూ రికార్డులు సరిచూడటం ద్వారా రైతులకు భరోసా కల్పించడమే



ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామస్తులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యోగి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**మహానంది, పల్లె వెలుగు**
మహానంది దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మదన్ కుమార్(33) అనే ఉద్యోగి మృతి చెందారు. శుక్రవారం ఈవో ఎన్ .శ్రీనివాసరెడ్డి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దేవస్థానం తరుపున అంత్యక్రియలకు రూ. 25 వేల చెక్కును మృతుని భార్యకు అందజేశారు. ఈవో మాట్లాడుతూ .. దేవస్థానం తరుపున ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,



వేద పండితులు రవిశంకర్ అవధాని, ప్రోటోకాల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య, సిబ్బంది, పలువురు



సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

# నెట్టేకల్ లో శివ స్వాముల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**-ఐక్యతకు మారుపేరే ఈ కార్యక్రమం**

**ఆదోని (పల్లె వెలుగు):**
ఆదోని మండల పరిధిలోని నెట్టేకల్ గ్రామంలో శివ స్వాముల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అన్నదాన కార్యక్రమాన్ని భక్తుల మధ్య నిర్వహించారు. ముందుగా శుక్రవారం ఉదయం శివ స్వాములు భక్తిశ్రద్ధల మధ్య శివనామస్మరాన్ని మారుమోగించారు. ఈ సందర్భంగా గురు స్వాములు రామాంజనేయలు స్వామి, అమ్రేష్ గౌడ్,



సుధీర్ సింగ్ మరియు శివ స్వాములు బలిజ చంద్రశేఖర్, బలిజ శేఖర్, ఈరన్న గౌడ్, బలిజ మంజునాథ్, మహేష్ యాదవ్, రవి యాదవ్, శేఖర్ యాదవ్, నాగిరెడ్డి,తిమ్మారెడ్డి,వైబి ఈరన్న వాల్మీకి, అయ్యన్న, రామ్ సింగ్, రఘు సింగ్, వీరేష్ వాల్మీకి లు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా గ్రామంలో శివ స్వాములు మాల దరిస్తారని ఈ తరుణంలోనే ప్రతి ఏడాది కూడా ఇరుముడితో వెళ్లే రెండు రోజులకు ముందే గ్రామం మొత్తం గ్రామ ప్రజల మరియు దాతల సహకారంతో అన్నదాన



కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం గ్రామంలోనీ కొండలో వెలిసిన శివాలయం నందు భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. ప్రతి ఏడాది కూడా శివ స్వాములు ఐక్యతతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, శివ స్వాములు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగత్తంతా జగదీశ్వర స్వరూపమే -ఇదే మనఋషులు మనకందించిన వారసత్వం



**కొత్తపల్లి. ఫిబ్రవరి 06 (పల్లె వెలుగు):**
జగత్తంతయూ జగదీశ్వర స్వరూపమేనని, ప్రతి జీవిపట్ల కరుణాపూరితమైన భావనతో మెదిలినపుడే పరిపూర్ణమైన మానవుడు అవుతాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ



ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రవచించారు. మూడు రోజులు స్వాత్మానంద సరస్వతి స్వామీజీ చేసిన శ్రీమద్రామాయణ, మహాభారత, భాగవత ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ



కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు సోముల కృష్ణారెడ్డి, గీతా ప్రచారకులు బాణాల లక్ష్మీనారాయణా చార్యులు, స్థానిక అర్చకులు గోసుకొండ రాఘవేంద్ర శర్మ, భక్తమండలి సభ్యులు ఎస్. నారాయణ రెడ్డి, శివరామిరెడ్డి, రామచంద్రారెడ్డి, చెన్నారెడ్డి, రామిరెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్ రెడ్డి, మల్లారెడ్డి, సోముల లక్ష్మీశ్వరమ్మ, లక్ష్మీదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అండర్-19 వరల్డ్ కప్: యువ భారత్ భారీ స్కోర్

**ఫిబ్రవరి 06 (పల్లె వెలుగు):**



జింబాబ్వే వేదికగా జరిగిన అండర్-19వరల్డ్ కప్ ఫైనల్ బరిలో యువభారత్ భారీ స్కోర్ చేసింది. 50 ఓవర్లగాను 9 వికెట్లు కోల్పోయి 411 పరుగుల కొండాంత లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ముందు ఉంచింది. వైభవ్ సూర్యవంశీ సెంచరీ(175-15ఫోర్లు,15 సిక్స్)తో కదంతొక్కాడు. కెప్టెన్ అర్ధసెంచరీతో అమూల్యమైన ఇన్నింగ్స్ ఆడాడు. సెమీ ఫైనల్‌లో సెంచరీతో చెలరేగిన అరోన్ జార్జ్ 9 పరుగులకే ఔట్ అయ్యాడు.

## తగ్గిన బంగారం, వెండి ధరలు

**ఫిబ్రవరి 06 (పల్లె వెలుగు):**




దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరింత దిగొచ్చాయి. క్రితం రోజుతో పోలిస్తే వీటి ధరలు స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ మార్కెట్‌లో శుక్రవారం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ. 1,58,000 పలికింది. గురువారంతో పోలిస్తే దాదాపు రూ. 1600 తగ్గింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 1,39,650గా ఉంది. మరోవైపు, కేజీ వెండి ధర రూ. 9వేలు దిగొచ్చి రూ. 2,60,000 పలికింది.

# గ్రామసభ వేదికపై దళిత సర్పంచ్ గుమ్మల చిట్టెమ్మ కి అవమానం

**-సీఎం చంద్రబాబు, జిల్లా కలెక్టర్ బాధ్యత వహించాలి**
**-ఆదోని డివిజన్ విద్యార్థి యువజన వామపక్ష నేతల మండిపాటు**
**-ఈరోజు కలగొట్ల గ్రామంలో జరిగిన అవమాన ఘటనపై**
**-విద్యార్థి, యువజన, వామపక్ష నేతలు తీవ్ర ఆగ్రహం**










ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 6
దళిత మహిళ అయినందుకే సర్పంచ్‌ను వేదికపైకి పిలవలేదా అని సీఎం చంద్రబాబు, కలెక్టర్‌ను నిలదీత. ఆదోని జిల్లా ప్రకటన, జాబ్ క్యాలెండర్ విడుదల. ఎన్నికల హామీల అమలుకు డిమాండ్ ఎమ్మిగనూరు మండలం కలగొట్ల గ్రామంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభ మరియు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో దళిత మహిళ సర్పంచ్ గుమ్మల చిట్టెమ్మ కి జరిగిన అవమానం తీవ్ర వివాదాస్పదంగా మారింది. గ్రామసభకు రాజ్యాంగబద్ధంగా అధ్యక్షత వహించాల్సిన సర్పంచ్‌ను వేదికపైకి కూడా ఆహ్వానించకుండా పక్కన పెట్టడం ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ ఆత్మకు విరుద్ధమని ఆదోని డివిజన్ పరిధిలోని విద్యార్థి సంఘాల నేతలు, యువజన సంఘాల నాయకులు, వామపక్ష పార్టీల నేతలు మరియు ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. దళిత మహిళ అయినందుకే ఆమెను గ్రామసభ అధ్యక్షురాలిగా వ్యవహరించనివ్వకుండా, సభ వేదికపైకి కూడా రానీయకుండా అవమానించడం దళిత వ్యతిరేక ధోరణికి నిదర్శనమని వారు ఆరోపించారు. ఈ ఘటన సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో జరగడం మరింత ఆందోళన కలిగిస్తోందని, దీనికి ముఖ్యమంత్రి మరియు కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి గారే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. దళితులంటే చిన్నచూపా ముఖ్యమంత్రి అంటూ సీఎం చంద్రబాబు నాయుడు ని, జిల్లా యంత్రాంగాన్ని నేరుగా నిలదీశారు. ఇది కేవలం ఒక దళిత సర్పంచ్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, ప్రజలతో ఎన్నికైన దళిత మహిళ ప్రజాప్రతినిధుల గౌరవంపై జరిగిన దాడిగా నేతలు అభివర్ణించారు. గ్రామసభను సర్పంచ్ లేకుండా నిర్వహించడం ప్రోటోకాల్ ఉల్లంఘన మాత్రమే కాకుండా రాజ్యాంగానికి చేసిన అపహాస్యమని వారు వ్యాఖ్యానించారు. అలాగే గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు విద్యార్థులకు, యువతకు, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అనేక హామీల్లో ఇప్పటివరకు ఏ ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం ద్వారా నిరుద్యోగ యువతను మోసం చేస్తున్నారని, ఆదోని జిల్లాను ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదని ఆరోపించారు. వెనుకబడిన ఆదోని డివిజన్ మరియు రాయలసీమ జిల్లాల్లో సాగునీరు, తాగునీరు, అభివృద్ధి, విద్య, వైద్య రంగాల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. ఆదోని మెడికల్ కళాశాల, యూనివర్సిటీల అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. దళిత సర్పంచ్ అవమానాన్ని ఖండిస్తూ, న్యాయమైన డిమాండ్లతో శాంతియుతంగా తమ గోడును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వినిపించేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని తమను పోలీస్ స్టేషన్లకు తరలించి ప్రశ్నించే హక్కులను కాల రాశారని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. శాంతియుత నిరసనకే అడ్డుపడి ఈ విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘనగా వారు పేర్కొన్నారు. చివరకు సొంత పూచీకత్తుపై బయటకు వచ్చినట్లు తెలిపారు. కలగొట్ల గ్రామ దళిత సర్పంచ్ గుమ్మల చిట్టెమ్మ కి జరిగిన అవమానంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే ప్రజలకు సమాధానం చెప్పాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. అదే విధంగా ఆదోని జిల్లాను తక్షణమే ప్రకటించాలి, జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలి, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని ఆదోని డివిజన్ పరిధిలోని విద్యార్థి, యువజన, వామపక్ష, జిల్లా సాధన సమితి నేతలు స్పష్టం చేశారు.

# రాయలసీమను 'రతనాల సీమ'గా మారుస్తాం-ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు

**-'మీ భూమి – మీ హక్కు'**
**రైతులకు అధికారిక రాజముద్రతో కూడిన కొత్త పాస్‌బుక్కుల పంపిణీ**
**ఎమ్మిగనూరు అభివృద్ధికి వరాల జల్లు.**
**టెక్స్‌టైల్ పార్క్, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు**







ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 6
రాష్ట్రంలో ప్రతి రైతు తన భూమిపై సర్వహక్కులు కలిగి ఉండాలని, ఆ ఆస్తికి ప్రభుత్వమే పూర్తి భద్రత కల్పిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం కలుగొట్ల గ్రామంలో నిర్వహించిన 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ శాఖల స్టాళ్లను ఆయన పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజా ప్రయోజనమే పరమావధి మంత్రుల ప్రశంసలు. ఈ సభలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వంటి నల్ల చట్టాలతో రైతులను భయపెట్టిందని, నేడు చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టగానే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు ఆస్తి హక్కు కల్పించారని కొనియాడారు. పాస్‌బుక్కులపై ముఖ్యమంత్రి ఫోటో కంటే రైతుల ఫోటోలే ఉండాలని భావించే గొప్ప వ్యక్తిత్వం మన సీఎం గారిదని పేర్కొన్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ, రాయలసీమ ప్రాజెక్టులపై గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. హంద్రీ-నీవా ప్రాజెక్టును పూర్తి చేసి రాయలసీమను సస్యశ్యామలం చేసే బాధ్యతను ఎన్డీయే ప్రభుత్వం తీసుకుందని, కేవలం ఏడాదిలోనే రూ.3,860 కోట్లు సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశామని తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ, పాస్‌బుక్ అనేది రైతులకు ఒక 'కరెన్సీ' లాంటిదని, దానికి విలువనిచ్చింది తమ ప్రభుత్వమేనన్నారు. మార్చిలో ముకేష్ అంబానీ రాకతో కర్నూలు జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మిగనూరుకు ముఖ్యమంత్రి వరాలు. స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు విజ్ఞప్తులపై స్పందిస్తూ ముఖ్యమంత్రి కీలక ప్రకటనలు చేశారు. హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ రూ.15 కోట్లతో ఇంటిగ్రేటెడ్ హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. దీనివల్ల 2000 మంది చేనేత కార్మికులకు ఉపాధి. సాగునీటి ప్రాజెక్టులు: పులికనుమ రిజర్వాయర్ సామర్థ్యం పెంపు, గురు రాఘవేంద్ర ఎత్తిపోతల పథకం మరమ్మతుల కోసం రూ.44 కోట్లు తక్షణ విడుదల. మౌలిక సదుపాయాలు: రూ.138 కోట్లతో ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డు నిర్మాణం, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు. సామాజిక భరోసా బుడగ జంగాల సామాజిక వర్గానికి ఎస్సీ హోదా దక్కే వరకు అండగా ఉంటామని, రిజర్వేషన్లు మినహా అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. కలుగొట్లలో పండుగ వాతావరణం. ముఖ్యమంత్రి పర్యటనతో కలుగొట్ల గ్రామం జనసందోహంతో నిండిపోయింది. తమ భూములకు రాజముద్రతో కూడిన పాస్‌బుక్కులు రావడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతు నడిపన్న మాట్లాడుతూ "గతంలో పాస్‌బుక్కులపై నాయకుల ఫోటోలు చూసి భయపడ్డాం, కానీ ఇప్పుడు రాజముద్రతో కూడిన పుస్తకాలు మా ఆస్తికి భరోసానిస్తున్నాయి" అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నాగరాజు, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, డిఐజి , సీఐలు, ఎస్సైలు, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఆర్ ఐ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో రైతుల అరిగోస- అశోక్ పోలే

వెల్దండ ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):
ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు పోలే అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ.. రైతులకు వానాకాలంలో వెంటాడిన యూరియా కష్టాలు యాసంగిలోనూ వీడటం లేదని, ఓవైపు యూరియా స్టాక్ ఉన్నదని ప్రభుత్వం చెప్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం నిలువలు కనిపించడం లేదు, ఫర్టిలైజర్ యాప్ ద్వారా పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం మాటలు నీటి మీద మూటలు గానే మిగిలాయని మండిపడ్డారు. ఫర్టిలైజర్ యాప్ లో యూరియా బస్తాలు, క్షణాల్లో అయిపోతున్నాయని, మండలంలో రైతులు యాసంగిలో పెద్ద ఎత్తున వరి, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. ఈ పంటలకు యూరియా పెద్ద మొత్తంలో అవసరం ఉన్న నేపథ్యంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు అరి గోస పడుతున్నారని అన్నారు. ఏ రంగంలోనైనా నూతన విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు దానికి కావలసినటువంటి.. శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించాలి. అందుకుగాను చాలామంది రైతులకు స్మార్ట్ ఫోన్ వాడకం కూడా తెలియదని, వారికి స్మార్ట్ ఫోన్లు కూడా లేవని, వారు ఏ విధంగా యూరియా బుక్ చేసుకుంటారో అని కనీస అవగాహన కూడా లేకుండా రైతులపై యాప్ గోస మోపడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా కాకుండా.. పాత పద్ధతిలోనే రైతులకు యూరియా అందించాలని ఆయన డిమాండ్ వ్యక్తం చేశారు. లేనిపక్షంలో రైతులను అందరినీ కలుపుకొని ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.



# పెసల శ్రీకాంత్ కు ప్రత్యేక గౌరవ పురస్కారం

**-పీడీజీ లయన్ డాక్టర్ యార్లగడ్డ జగన్ మోహన్ రావు స్మారక ఏపీ లయన్స్ సేవా యజ్ఞం సేవా పురస్కారాలు**




విజయవాడ ఫిబ్రవరి 06 (పల్లె వెలుగు):
సేవే జీవితం" అనే మహత్తర ఆదర్శంతో మానవాళికి చేసిన అసాధారణ సేవలను గుర్తించి, లయన్స్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సేవా సంస్థకు చెందిన ప్రముఖ సేవాదారుడు లయన్ డాక్టర్ ఏ.వి.ఆర్. ప్రసాద్ కి "మానవాళికి చేసిన అసాధారణ సేవా పురస్కారం" ఘనంగా ప్రదానం చేయబడింది.అదేవిధంగా, నంద్యాల సేవా ప్రగతి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మరియు వ్యక్తిగతంగా పెసల శ్రీకాంత్ సహకారంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సహాయకులకు గత 9 సంవత్సరాలుగా నిరంతరంగా నిర్వహిస్తున్న ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమం పూర్తి చేసిన సందర్భంగా, ఆ సేవలను గుర్తిస్తూ క్లబ్‌కు మరియు వారికి ప్రత్యేక గౌరవ పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ పురస్కార ప్రదాన కార్యక్రమం విజయవాడలోని లయన్స్ సేవా భవన్ ప్రాంగణంలో, చిగురుపాటి మంజులా వాణి వరప్రసాద్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. లయన్ డాక్టర్ ఏ.వి.ఆర్. ప్రసాద్ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థలో. 316 జే పూర్వ జిల్లా గవర్నర్‌గా,316 మల్టిపుల్ కౌన్సిల్ పూర్వ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, సమాజ సంక్షేమం, మానవ సేవ, ఆరోగ్య కార్యక్రమాలు మరియు సేవా విస్తరణలో అనేక ఆదర్శప్రాయమైన కార్యక్రమాలను చేపట్టారు. అత్యంత మంచి మనసు కలిగిన వ్యక్తిగా,కరుణతో నిండిన హృదయంతో, స్నేహపూర్వక స్వభావంతో అందరినీ ఆప్యాయంగా పలకరించే మహానుభావుడిగా, ఇంతటి వినయం, మానవీయత కలిగిన వ్యక్తిని అరుదుగా మాత్రమే చూడగలమనే అభిప్రాయాన్ని ఈ సందర్భంగా పలువురు వ్యక్తం చేశారు.ఆయన అందించిన అమూల్యమైన సేవలను గౌరవిస్తూ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, సేవా సంస్థల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని పురస్కార గ్రహీతలను హృదయపూర్వకంగా అభినందించారు.

# అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించిన జిల్లా సైన్స్ అధికారి సుందరరావు



రుద్రవరం.పల్లె వెలుగు
జిల్లా సైన్స్ అధికారి సుందరరావు రుద్రవరం ఆదర్శ పాఠశాలలోని అటల్ టింకరింగ్ ల్యాబ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఏటీఎం విద్యార్థుల కార్యకలాపాలను పరిశీలించి, ల్యాబ్ నిర్వహణకు సంబంధించిన ప్రాజెక్టులు మరియు పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులను చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో రాష్ట్ర కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని మరింత సృజనాత్మకంగా ముందుకు సాగాలని విద్యార్థులకి సూచించారు.ఈ సందర్శన ఏటీ ఎల్ విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి మోనో యాక్షన్ పోటీలో రుద్రవరం ఆదర్శ పాఠశాల యతేంద్ర సింహ




రుద్రవరం.పల్లె వెలుగు
యోగోడా చారిటబుల్ ట్రస్ట్ గుంటూరు ఆధ్వర్యంలో నిర్వహించిన 150 సంవత్సరాల వందేమాతరం వేడుకల సందర్భంగా జనవరి 2026లో జరిగిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ మోనో యాక్షన్ పోటీలలో, రుద్రవరం ఆదర్శ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థి యేతింద్ర సింహ ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణం అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విజయం జె .డీ తెహేర సుల్తానా విలువైన మార్గదర్శకత్వం, నిరంతర సహకారం, అలాగే రాష్ట్రం ఏఎంఓలు, జిల్లా అధికారులు, మండల అధికారులు, మా పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది ,తల్లి తండ్రులు, గ్రామ పెద్దలు సహకారంతో సాధ్యమైందని పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు తెలిపారు. మోనో యాక్షన్ ప్రదర్శనలో విద్యార్థి అల్లూరి సీతారామరాజు పాత్రలో అడుగులు వేస్తూ, ప్రభావవంతమైన డైలాగులు చెబుతూ ప్రేక్షకులను,అందరినీ ఆకట్టుకున్నాడని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థిని, సహకరించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# త్రాగునీరు లేని రైల్వే స్టేషన్



**కోసిగి, ఫిబ్రవరి-06 (పల్లెవేలుగు):** మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ లో త్రాగునీటి సమస్యలపై సిపిఐ మండల కార్యదర్శి ఎం. గోపాల్, ఏఐకేఎస్ రైతు సంఘం మండల అధ్యక్షులు పి తాయన్న మాట్లాడుతూ కోసిగి రైల్వే స్టేషన్ లో చాలా రోజుల నుండి రైలు ప్రయాణం చేసే ప్రజలకు త్రాగడానికి మంచు నీరు లేక తీవ్రంగా ఇబ్బందికి గురి అవుతున్నారు. ఈ రైల్వే స్టేషన్ లో కొన్ని రైలు బండ్లు నిలబడుతున్నాయి. ఈ రైలు నిలవడం వల్ల రోజుకి ప్రయాణం చేసే ప్రయాణకులు దగ్గర నుండి కొన్ని వేల రూపాయలు టికెట్ కలెక్షన్ అవుతున్నాయి. మరియు ప్రతి సం. ఒక్కసారి కోసిగి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. ఎల్లమ్మ జాతరకు వచ్చే భక్తులు కర్ణాటక. మహారాష్ట్ర నుండి ఏపీ నుండి చుట్టుప్రక్కల ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కుబడి తీర్చుకుంటున్నారు. ఎల్లమ్మ జాతరలో భక్తులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగడానికి మంచి నీరు మహిళలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోసిగి ఎల్లమ్మ కుడి పూజలకు మరియు కోసిగి రైల్వే స్టేషన్లో త్రాగడానికి మంచి నీరు కల్పించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేశారు.

# గంగ కాలువను పరిశీలించిన టీజీపీ ఛైర్మన్



**బండిఆత్మకూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 6:** బండిఆత్మకూరు మండల పరిధి లో ఉన్న జి సి పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ కు పడిన గండిని తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవరెడ్డి శు క్రవారం సాయంత్రం సందర్శించి పరిశీలించారు. నీటిమట్టాన్ని తగ్గించి గండిపడిన ప్రాంతంలో సైడ్ వాళ్ళు మరింత కోతకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన కాలువలో నీటి ప్రవాహాన్ని తగ్గించి గండిని పూడ్చి వేయాలని తెలుగు గంగ ఈ ఈ శంకర్ రెడ్డిని ఆదేశించారు. ఎగువన దిగువన ఉన్న రైతన్నలు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా జెసిబి ప్రోక్లైనర్లు మిషన్లు సిద్ధం చేసి గండి ని పూడ్చివేయాలని ఆదేశించారు గండిని పూడ్చి వేసేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని టీజీపీ చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 6:** బండి ఆత్మకూరు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1:00 వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కంబగిరి శుక్రవారం రాత్రి తెలిపారు. విద్యుత్ సరఫరా లో ఏర్పడే అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ విజ్ఞప్తి చేశారు.

# మంత్రిని కలిసిన కమతం వెంకటేష్



**ఆదోని (పల్లె వెలుగు):** రి రాష్ట్ర రెవెన్యూ స్టాంపుల మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆదోని పర్యటన రాగా వారికి ఆదోని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ నాయకుడు కమతం వెంకటేష్ వారికి ఆదోని జిల్లాగా విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు కర్నూల్ జిల్లా పశ్చిమ ప్రాంత మైనటువంటి ఆదోని ఐదు నియోజకవర్గాల ప్రజల ఆకాంక్ష ఆదోని జిల్లాగా ఏర్పడితే ఉద్యోగ ఉపాధి పరిశ్రమలు వస్తావని కరువు నివారణ వలస నివారణ ఉంటుందని తెలియజేశారు.కమతం వెంకటేష్ దివ్యాంగుల సాధికారత ఫోరం డీఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు.

# అర్జీలకు సత్వర పరిష్కారం



**పల్లె వెలుగు ఫిబ్రవరి 6:** మీకోసం కార్యక్రమంలో సమర్పించిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ అధికారులకు సూచించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో గిరిజనుల నుంచి అధికారులు 137 వినతులను స్వీకరించారు. అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ అధికారులకు సూచించారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో గిరిజనుల నుంచి అధికారులు 137 వినతులను స్వీకరించారు.

# రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడొద్దు: కేటీఆర్ పిలుపు

**-ప్రజా సమస్యలపైనే సమరం చేయాలి**

**-కాంగ్రెస్ వైఫల్యాలు, హామీల మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**-మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని నిలదీయాలి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 06(పల్లెవేలుగు):** ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో ఎవరూ పడవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల వేళ తన ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలులో జరిగిన మోసాన్ని కప్పిపుచ్చుకోవడానికే రేవంత్ రెడ్డి తిట్ల రాజకీయాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో ఒక వికృత రాజకీయ క్రీడ నడుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధన కోసం పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటం చేసి, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన నాయకుడు కె. చంద్రశేఖర్ రావు అని కేటీఆర్ గుర్తు చేశారు. తండ్రిలా రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పాడుబడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్ గారని కొనియాడారు. కేసీఆర్ ఎప్పుడూ బిరుదులు, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సే ఆయనకు నిజమైన గౌరవమని స్పష్టం చేశారు. ప్రస్తుతం అధికార గర్వంతో రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని దాచిపెట్టేందుకు కేసీఆర్ వ్యక్తిత్వంపై విషం చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది ఒక వ్యక్తిపై మాత్రమే కాదు, తెలంగాణ ఉద్యమ చరిత్రపై జరుగుతున్న దాడిగా ఆయన అభివర్ణించారు. అందుకే పార్టీ శ్రేణులు ఎవరూ ఈ 'తిట్ల ట్రాప్'లో పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో చర్చ జరగాల్సింది వార్డుల మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ అందాల్సిన పథకాలపై కావాలని కేటీఆర్ అన్నారు. కానీ రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజల కన్నీటిని తుడిచే దిశగా బీఆర్ఎస్ పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న కష్టాలు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చేతిలో నలుగుతున్న అన్నదాతల పరిస్థితిపై గొంతెత్తాలని సూచించారు. ఫీజు రీయింబర్స్మెంట్ రాక చదువులు ఆగిపోతున్న విద్యార్థుల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడుతున్న పిల్లల పరిస్థితికి రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని ప్రశ్నించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు, పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రజలకు వివరించాలని, నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి 'కోవర్టు' ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల తీర్పే కేసీఆర్‌కు ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ ఎదుర్కొంటున్న బలంగా తీసుకెళ్లాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి ఎప్పటికీ వెలుగుతూనే ఉంటుందని అన్నారు. చివరగా, రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని కేటీఆర్ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ హామీలపై ప్రజలు ఆలోచించాలి: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**-జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు**

**-రెండేళ్లలో ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపణ**

**-మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటేయాలని పిలుపు**



**జమ్మికుంట, ఫిబ్రవరి 06 (పల్లెవేలుగు):** హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని అబాది జమ్మికుంట గ్రామంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల వార్డు స్థాయి సమావేశాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన ఈ సమావేశాల్లో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతుబంధు, తులం బంగారం, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, వడ్లకు రూ.500 బోనస్, మహిళలకు రూ.2,500, బతుకమ్మ చీరలు వంటి హామీలు ఏవీ అమలుకాలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన మొత్తం బకాయిల పాలనగా మారిందని పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. రైతుబంధు, సన్న వడ్లకు బోనస్, ఫీజు రీయింబర్స్మెంట్, షాదీ ముబారక్, పెన్షన్లు వంటి అనేక బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని విమర్శించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇంటింటికి వచ్చే కాంగ్రెస్, బీజేపీ నాయకులను వారి హామీలపై ప్రజలు గట్టిగా ప్రశ్నించాలని, మాయమాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జమ్మికుంట పట్టణంలో 13వ, 14వ వార్డుల్లో నిర్వహించిన మున్సిపల్ వార్డు స్థాయి సమావేశాలు విజయవంతంగా జరిగాయని తెలిపారు. "మన తెలంగాణను కాపాడుకోవాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి నిలబెట్టాలంటే, జమ్మికుంట అభివృద్ధి కొనసాగాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలి" అని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఎన్నికల ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుదీర్ కుమార్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అది మన ఆత్మగౌరవ సంకేతం

**పల్లె వెలుగు ఫిబ్రవరి 6:** అమెరికా ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను బయటి దేశాలవారే ఎక్కువగా పొందుతున్నారనే ఉద్దేశంతో ఆ పథకాలపై ఆధారపడి జీవిస్తున్న వలసదారుల లెక్కలు తీసింది ట్రంప్ ప్రభుత్వం. ఈ లెక్కల ఆధారంగా ఏకంగా 75 దేశాల పౌరులకు కొత్తగా అమెరికా రావడానికి అవసరమైన వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏ దేశమైనా సొంత పౌరుల కోసమే ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తుంది. కానీ నిబంధనల్లో లొసుగుల్ని వాడుకుంటూ ఆ ప్రయోజనాల్ని ఇతరులు గరిష్ఠంగా కాజేస్తోంటే ఎవ్వరైనా ఏం చేస్తారో ట్రంప్ కూడా అదే చేశారు. గమనించాల్సిన అంశం ఏంటంటే పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు, రష్యా వంటి దేశాలు కూడా ఈ జాబితాలో ఉన్నాయి. భారత్ మాత్రం ఈ జాబితాలో లేదు. అమెరికాలో అడుగుపెడుతున్న భారతీయులు తమ నైపుణ్యాలు, సామర్థ్యాల మీద ఆధారపడి బతుకుతున్నారే తప్ప, అమెరికా ప్రభుత్వపు దయాదాక్షిణ్యాల మీద కాదని దీన్ని బట్టి స్పష్టమవుతోంది.ట్రంప్ నిర్ణయం కొందరికి కంటగింపుగా కనిపించవచ్చు. అధికారికంగా వీసా ప్రాసెసింగ్ నిలిపివేయకుండా కేవలం వీసాలు తిరస్కరిస్తూ వచ్చినా ఇంత చర్చ జరిగేది కాదు. కానీ ట్రంప్ తాను ఆయా దేశాలను వెలివేస్తున్నట్టు స్పష్టం చేయదల్చుకున్నారు కనుకనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో ఉంటున్న ఆయా దేశాలకు చెందిన వలసదారులు అక్కడి సంక్షేమ పథకాలన్నింటినీ హైజాక్ చేసేస్తుండటం ఆ తీవ్ర నిర్ణయానికి దోహదం చేసింది. ఈ జాబితాలో అమెరికాతో పోటీపడగల అగ్రదేశం అని చెప్పుకునే చైనా నుంచి చిన్న దేశాల వరకు అనేకం ఉన్నాయి... మనం తప్ప! అమెరికాలోని భారతీయుల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసే అంశం అది. అమెరికన్లు కూడా మనల్ని గౌరవించి తీరాల్సిన సంగతి ఇది. అమెరికన్ వ్యవస్థకు భారతీయులు కంట్రిబ్యూట్ చేస్తున్నారే తప్ప, అమెరికా నుంచి వారు తీసుకునే విధంగా లేరు. ఇందుకు భారతీయుల జీవన విధానంలోని క్రమశిక్షణ, ఆర్థిక వనరుల నిర్వహణ, తమ కాళ్లపైనే తాము నిలబడాలనుకునే ధోరణి ఒక కారణం. భారతీయ వలసదారులు ఎక్కువగా నైపుణ్య ఆధారిత, ఉన్నత వేతనాలు గల రంగాల్లోనే ఉన్నారు. సాంకేతిక, వైద్య, ఇంజనీరింగ్, పరిశోధన, వ్యాపార రంగాల్లో పనిచేస్తున్నారు. ఇవి స్థిరమైన ఆదాయం ఇచ్చే ఉద్యోగాలు. కాబట్టి ప్రభుత్వ సహాయం, పథకాలను అర్థించే స్థితిలో భారతీయులు లేరు. ప్యూ రీసెర్చ్ సెంటర్ ప్రకారం, 2023 నాటికి అమెరికాలో సుమారు 52 లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. అమెరికాలోని అన్ని ప్రధాన వలస సమూహాల్లో భారతీయుల కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం. 2023లో ఆసియాఅమెరికన్ కుటుంబాల సగటు ఆదాయం సుమారు లక్షా అయిదు వేల డాలర్లుగా ఉన్నా, భారతీయుల ఆదాయం దానికన్నా ఎక్కువ. భారతీయుల నేతృత్వంలోని కుటుంబాల సగటు వార్షిక ఆదాయం లక్షా యాభై వేల డాలర్లకు పైగా ఉంది. ఇది అమెరికా జాతీయ సగటును మాత్రమే కాదు, ఇతర వలసదారుల సగటును కూడా దాటింది. ఈ అధిక ఆదాయం కారణంగా భారతీయులు స్థానిక, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు భారీగా పన్నులు చెల్లిస్తున్నారు. ఆర్థికంగా చూస్తే, వారు వ్యవస్థ నుంచి తీసుకునేదాని కంటే ఎక్కువగా అందిస్తున్నారు. అందుకే భారతీయ అమెరికన్లను




'నికర కంట్రిబ్యూటర్లు'గా ఆర్థిక నిపుణులు పిలుస్తున్నారు. వలస విధానాలు ఎలా ఉంటే ఫలితాలు ఎలా ఉంటాయన్న దానికి భారత్ మంచి ఉదాహరణ. నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యం, విద్యకు ప్రాధాన్యం ఇచ్చిన వలస మార్గాలు సమాజాన్ని బలపరుస్తాయి. ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయి. ఇటు సొంత దేశాన్ని, అటు వలస వెళ్లిన దేశాన్ని కూడా గౌరవప్రద స్థితిలో ఉంచుతాయి. అమెరికాలో భారతీయ వలసదారులు ఎక్కువగా సంపాదిస్తున్నారు, ఎక్కువగా పన్నులు చెల్లిస్తున్నారు, అక్కడి ప్రభుత్వ సహాయంపై తక్కువగా ఆధారపడుతున్నారు. అన్ని దేశాల వీసా ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేయడం ఒక రకంగా అమెరికాలోని భారతీయులకు సానుకూలాంశం అయ్యే అవకాశం ఉంది. ఉద్యోగాధారిత గ్రీన్ ఇది కొత్తగా మంది భారతీయులు నివసిస్తున్నారు. అమెరికాలోని అన్ని ప్రధాన వలస సమూహాల్లో భారతీయుల కుటుంబాల సగటు ఆదాయం అత్యధికం.యాభై వేలకు పైగా గ్రీన్ కార్డ్ స్లాట్స్ ఖాళీ అవుతాయి. ఈ 75 దేశాలకు స్లాట్స్‌ను వినియోగించుకోలేరు.

పల్లె వెలుగు


# సంపన్నుల అనుకూల సంస్కరణల ఎక్స్‌ప్రెస్

(పల్లె వెలుగు దినపత్రిక) ఫిబ్రవరి 06:

తాను కర్తవ్య బాటలో నడుస్తా ను మినహా కవిత్వాలు ఉండవు, మహనీయుల ప్రస్తావన ఉండదు అన్నట్లుగా కేంద్ర ఆర్థికమంత్రి బడ్జెట్ ఉపన్యాసం చేశారు. తాము సాధించిన ఆర్థిక అభివృద్ధి ఏమిటో కూడా చెప్పటానికి సాహసించని ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా సుదూర తీరాలకు తీసుకెళ్లే సంస్కరణలను అమలు చేశామని చెప్పుకుంది. సామాన్యులకు నష్టం చేసే సంస్కరణలకు మరలా పెద్దపీట వేసింది. పేదలు, వసతులు లేని నిరుపేదలు, ప్రతికూల పరిస్థితుల్లో ఉన్నవారిపై కేంద్రీకరించడం తమ సంకల్పం అని చెప్పిన ప్రభుత్వం వారికి చేసే బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల చూపకపోగా తగ్గించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, సబ్సిడీల్లో ఇది స్పష్టంగా కనపడుతుంది. కార్పొరేట్ కంపెనీలకు ఉపకరించే ప్రతిపాదనలు మాత్రం బడ్జెట్‌లో మెండుగా ఉన్నాయి. మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేసే ప్రైవేట్ పెట్టుబడిదారులు తీసుకునే అప్పులకు ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణంలో ఉన్న ప్రైవేట్ కంపెనీలు అంచనాలకు మించి బ్యాంకు అప్పులు తీసుకుని ఎగ్గొట్టిన అనుభవాలు మన ముందు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల రియల్ ఎస్టేట్ ఆస్తుల అమ్మకానికి రియల్ ఎస్టేట్ మదుపు సంస్థలను స్థాపించనున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. అరుదుగా దొరికే భూగర్భ వనరులు ఉండే ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కలిపే ఒక నడవాను స్థాపించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన గిరిజనులను తమ నివాసాలు, భూముల నుండి బయటకు పంపి, మైనింగ్ కంపెనీలకు లాభాలు చేకూర్చడానికి ఉపయోగపడుతుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వాయుయాన రంగానికి ప్రోత్సాహకాలు ఇచ్చింది. ప్రైవేట్ పెట్టుబడుల కోసం నగర ఆర్థిక ప్రాంతాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పింది. పెట్టుబడుల మీద వచ్చే లాభాల కోసం సంస్కరణలు అమలు చేయనున్నట్లు పేర్కొంది. బ్యాంకింగ్ సంస్కరణలను కొనసాగిస్తామని ప్రతిపాదించడం అంటే ప్రభుత్వ బ్యాంకుల విలీనాలు, ప్రైవేటీకరణలు కొనసాగటమే. దీనికి ఫైనాన్షియల్ స్థిరత్వం, అందుబాటు, వినిమయదారులకు రక్షణ కల్పిస్తూనే వికసిసత్ భారత్ బ్యాంకింగ్ కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ విద్యుత్ కార్పొరేషన్లు పునర్వ్యవస్థీకరణ (స్ట్రక్చరల్) సంస్కరణలకు గురవుతాయి. ఇటువంటి సంస్కరణలను చంద్రబాబు పాలనలో 90వ దశకంలో చూశాం. సైజు తగ్గించడం, మూసివేయడం లేదా అమ్మడం ఈ సంస్కరణల లోగుట్టు. విదేశాల్లో ఉండే భారతీయులకు, ఇండియా కంపెనీలలో పెట్టే పెట్టుబడి పరిమితిని వ్యక్తిగతంగా 5 నుండి 10 శాతానికి, అందరికీ కలిపి ఉండే పరిమితిని 10 నుండి 20 శాతానికి పెంచినట్టు బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో ఐదు ప్రాంతీయ మెడికల్ హబ్‌లను స్థాపించనున్నట్లు తెలిపారు. విదేశీ-స్వదేశీ లాభదాయక కార్పొరేట్ కంపెనీలు కట్టే కనీస ప్రత్యామ్నాయ పన్నును 15 నుండి 14 శాతానికి తగ్గించినట్లు పేర్కొన్నారు. సంపన్నులపై సంపద పన్ను వేయాలన్న డిమాండ్‌ను





పట్టించుకోలేదు. విదేశీ పెట్టుబడులు స్థాపించే డేటా సెంటర్లకు 2047 వరకు పన్ను హాలిడే ప్రకటించారు. సంపన్నులు వాడుకునే విదేశీ సరుకులపై దిగుమతి పన్ను తగ్గించారు. అనేక సరుకుల దిగుమతి సుంకాలను కూడా తగ్గించారు. కేంద్ర బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్లకు అనేక పన్ను రాయితీలు ప్రకటించారు. మరోవైపు ప్రజలపై వేసే భారాలను యథాతథంగా కొనసాగించారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ మీద వేసే కేంద్ర ఎక్సయిజ్ డ్యూటీలో 2024-'25 నుండి 2026-'27 వరకు సుస్థిర పెరుగుదల కొనసాగించారు. ప్రభుత్వం తన పెట్టుబడి ఖర్చును నానాటికీ పెంచుతున్నట్లు చూపిస్తోంది. వాస్తవంలో 2023-'24 నుండి నేటి బడ్జెట్ వరకు మొత్తం ఖర్చులో దాని వాటాలో పెరుగుదల లేదు. జిడిపి లో శాతంగా చూసినపుడు కూడా ఎదుగుదల లేదు. మొత్తం ఖర్చులో ఆరోగ్యం వాటా ఇప్పటికీ 1.96 శాతంగానే ఉంది. 2020లో దాన్ని కనీసం 2 శాతానికి పెంచుతామన్న మోడీ వాగ్దానం గాలిలో కలిసిపోయింది. విద్యారంగానికి కూడా కేటాయింపులు 3 శాతం లోపే ఉన్నాయి. గ్రామీణ ఉపాధిలోని పని దినాల సంఖ్య 2020-'21లో 380.04 కోట్ల నుండి 2025-'26 (డిసెంబర్ వరకు)లో 183.77 కోట్లకు పడిపోయింది. ఎరువులు, ఆహారం, పెట్రోలియం సబ్సిడీల్లో ప్రతి సంవత్సరం కోత వేస్తున్న ప్రభుత్వం రక్షణ రంగానికి కేటాయింపులను 2024-'25లో ఉన్న రూ. నాలుగున్నర లక్షల కోట్లను, ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పెంచింది. ప్రభుత్వం చేసే అప్పుల్లో, అప్పుల మీద కట్టే వడ్డీలలో స్థిరమైన పెరుగుదల ఉంది. మొత్తం రాబడిలో అప్పుల వాటా 24 శాతం ఉండగా, మొత్తం ఖర్చులో వడ్డీల చెల్లింపులకు 20 శాతం పోతోంది. రాబడిలో కార్పొరేట్ కంపెనీలు కట్టే పన్నుల వాటా 18 శాతం మాత్రమే ఉండగా, అత్యధిక మధ్యతరగతి కట్టే ఆదాయ పన్ను వాటా దాని కంటే ఎక్కువగా 21 శాతం ఉంది. రాష్ట్రాలకు ప్రభుత్వం మొండి చేయి చూపింది. ఏపీ కి బడ్జెట్‌లో నిధులు పెంచమని సీఎం, ఇతర మంత్రులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా మోడీ బడ్జెట్ కనికరం చూపలేదు. రాష్ట్రానికి చెందిన టిడిపి లోక్‌సభ ఎంపీ ఒకరు విలేకరుల సమావేశంలో నీళ్లు నమిలారు. అరుదుగా దొరికే ఖనిజాల నడవాలో ఏపీ కూడా ఉందని, హైదరాబాద్ నుండి చెన్నై వెళ్ళే స్పీడు రైల్వే కారిడార్ ఏపీ గుండా పోవలసిందేనని చెప్పి సరిపెట్టుకున్నారు. మధ్య, చిన్నతరహా పరిశ్రమలకు కూడా బడ్జెట్ ఆపన్న హస్తం చూపలేదు. పరిశ్రమల అభివృద్ధికి 5 సంవత్సరాలకు గాను రూ. 10 వేల కోట్ల నిధి కేటాయించింది. మొత్తం మాన్యుఫాక్చరింగ్‌లో 35.4, ఎగుమతుల్లో 48.5, జిడిపి లో 31.1 శాతం వాటాలను కలిగి 32.82

కోట్ల మందికి ఉపాధి చూపిస్తున్న ఈ రంగం పట్ల చిన్నచూపు చూసింది. వ్యవసాయ రంగ అభివృద్ధి 3.5 శాతానికి తగ్గుతుందని అంచానాలు వచ్చినప్పటికీ ఆ రంగానికి కేటాయింపులు నికరంగా పెంచలేదు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు కేటాయింపులు తగ్గాయి లేదా అదే విధంగా ఉన్నాయి. ఫలితంగా స్కీమ్ వర్కర్లకు 2018 నుండి కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచడం లేదు. లబ్ధిదారుల ప్రయోజనాలు కూడా దెబ్బతింటున్నాయి. బడ్జెట్‌లో కార్మికులు, ఉద్యోగుల ప్రస్తావన ఎక్కడా లేదు. లేబర్‌కోడ్‌లు తెచ్చినందు వలన, ఫైనాన్స్ రంగంలో సంస్కరణలు చేసినందున గత మూడు సంవత్సరాలుగా అభివృద్ధి 7 శాతం చుట్టూ తిరుగుతోందని ఆర్థిక సర్వే చెప్పింది. కార్మిక హక్కులను హరిస్తేనే అభివృద్ధి జరుగుతుందని పరోక్షంగా తేల్చింది. అందర్నీ తోడు చేసుకునే విధానం తమది కాదని పరోక్షంగా చెప్పింది. బడ్జెట్‌లో ఇపిఎస్ పెన్షనర్ల కనీస పెన్షన్ డిమాండ్ ప్రతి ఫలించలేదు. గిగ్ వర్కర్లు, అసంఘటిత కార్మికుల సంక్షేమం ప్రస్తావన లేదు. పెన్షన్ నిధులను, కార్మికుల వేతనాలు, తదితర పని పరిస్థితులను మార్కెట్‌కు అప్పజెప్పే మోడీ ప్రభుత్వ కార్మిక విధానం దీనికి అడ్డుపడుతోంది. కార్పొరేట్లకు అనేక పన్ను రాయితీలు ప్రకటించారు. మరోవైపు ప్రజలపై వేసే భారాలను యథాతథంగా కొనసాగించారు. పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ మీద వేసే కేంద్ర ఎక్సయిజ్ డ్యూటీలో 2024-'25 నుండి 2026-'27 వరకు సుస్థిర పెరుగుదల కొనసాగించారు. ప్రభుత్వం తన పెట్టుబడి ఖర్చును నానాటికీ పెంచుతున్నట్లు చూపిస్తోంది. వాస్తవంలో 2023-'24 నుండి నేటి బడ్జెట్ వరకు మొత్తం ఖర్చులో దాని వాటాలో పెరుగుదల లేదు. జిడిపి లో శాతంగా చూసినపుడు కూడా ఎదుగుదల లేదు. మొత్తం ఖర్చులో ఆరోగ్యం వాటా ఇప్పటికీ 1.96 శాతంగానే ఉంది. 2020లో దాన్ని కనీసం 2 శాతానికి పెంచుతామన్న మోడీ వాగ్దానం గాలిలో కలిసిపోయింది. విద్యారంగానికి కూడా కేటాయింపులు 3 శాతం లోపే ఉన్నాయి. గ్రామీణ ఉపాధిలోని పని దినాల సంఖ్య 2020-'21లో 380.04 కోట్ల నుండి 2025-'26 (డిసెంబర్ వరకు)లో 183.77 కోట్లకు పడిపోయింది. ఎరువులు, ఆహారం, పెట్రోలియం సబ్సిడీల్లో ప్రతి సంవత్సరం కోత వేస్తున్న ప్రభుత్వం రక్షణ రంగానికి కేటాయింపులను 2024-'25లో ఉన్న రూ. నాలుగున్నర లక్షల కోట్లను, ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.6 లక్షల కోట్లకు పెంచింది. తాను నిర్దేశించుకున్న కర్తవ్యాలను నెరవేర్చడంలో మోడీ ప్రభుత్వం విఫలమవుతున్నది. మభ్య పెట్టడానికి తాను చూపించే ఆత్మనిర్భర్ (స్వయం సమృద్ధి) పల్టీలు కొడుతున్నది. అందర్నీ కలుపుకుని, రాబడిలో కార్పొరేట్ కంపెనీలు కట్టే పన్నుల వాటా 18 శాతం మాత్రమే ఉండగా, అత్యధిక మధ్యతరగతి కట్టే ఆదాయ పన్ను వాటా దాని కంటే ఎక్కువగా 21 శాతం ఉంది. రాష్ట్రాలకు ప్రభుత్వం మొండి చేయి చూపింది. ఏపీ కి బడ్జెట్‌లో నిధులు పెంచమని సీఎం, ఇతర మంత్రులు ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేసినా మోడీ బడ్జెట్ కనికరం చూపలేదు. అందరి అభివృద్ధితో 2047 కల్లా వికసిత్ (అభివృద్ధి చెందిన) భారత్ సాధించడం ఇటువంటి బడ్జెట్లతో సాధ్యం కాదు.

# ప్రజలపై భారాలు మోపే బడ్జెట్ మరో స్పష్టమైన సాక్ష్యం

(పల్లె వెలుగు దినపత్రిక) ఫిబ్రవరి 06:

పార్లమెంటులో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్ ఈ ప్రభుత్వ ఆర్థిక విధానానికి మరో స్పష్టమైన సాక్ష్యం. ఈ బడ్జెట్ ప్రజల అవసరాల కోసం రూపొందినది కాదు. కార్పొరేట్ మూలధనం, కమ్యూనల్ రాజకీయాల కలయికలో తయారైన లెక్కల మాయాజాలం మాత్రమే. వారు తయారు చేసినదే ఆర్థికమంత్రి పార్లమెంట్‌లో చదివారు. బడ్జెట్ అనేది కేవలం ఆదాయ, వ్యయాల పట్టిక కాదు. అది ఏ ప్రభుత్వానికైనా తన వర్గ స్వభావాన్ని బహిర్గతం చేసే రాజకీయ పత్రం. ఎవరి నుంచి ఆదాయం వసూలు చేస్తారు? ఆ డబ్బును ఎవరి కోసం ఖర్చు చేస్తారు? అన్న ప్రశ్నలకు బడ్జెట్ స్పష్టమైన సమాధానం ఇస్తుంది. ఆ కోణంలో చూస్తే, ఈ బడ్జెట్ పేదలు, కార్మికులు, రైతులు, గ్రామీణ కూలీలకు సంబంధించినది కాదు. ఇది ధనవంతుల ప్రయోజనాలను కాపాడే విధాన ప్రకటన. ప్రజల కొనుగోలు శక్తి పెంపుపై దృష్టి ఏది? నిరుద్యోగం పెరుగుతున్నప్పుడు, ధరలు ఎగబాకుతున్నప్పుడు, వ్యవసాయం సంక్షోభంలో ఉన్నప్పుడు, కార్మికుల కష్టాలు పెరుగుతున్నప్పుడుడ ప్రభుత్వ బడ్జెట్ ఉత్పత్తి పెంపు, ఉపాధి సృష్టి, ప్రజల కొనుగోలు శక్తి పెంపుపై దృష్టి పెట్టాలి. ప్రజా పెట్టుబడులను పెంచి, సంక్షేమాన్ని బలోపేతం చేయాలి. ఇది కనీస ఆర్థిక తర్కం. కానీ, ఈ బడ్జెట్ దానికి పూర్తి విరుద్ధంగా ఉంది. ప్రజా ఖర్చులను పెంచడం బదులు వాటిని కత్తిరించడం, సంక్షేమ పథకాలను బలపరచడం




బదులు నిర్వీర్యం చేయడం, ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయడం బదులు ప్రైవేటీకరణకు దారులు వేయడండఇవే ఈ బడ్జెట్ అసలు లక్షణాలు. ఆర్థిక సంక్షోభాన్ని పరిష్కరించడం కాదు, దాని భారాన్ని ప్రజలపైకి నెట్టడమే ఈ విధానం. సంక్షేమానికి అడ్డగోలు కోతలు. 2025-26 బడ్జెట్‌లో మొత్తం వ్యయం రూ.50,65,345 కోట్లుగా ప్రకటించారు. కానీ, సవరించిన అంచనాల్లో దాన్ని 49,64,842 కోట్లకు తగ్గించారు. అంటే ప్రకటించిన ఖర్చులోనే దాదాపు లక్ష కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ఇప్పుడు మళ్లీ రూ.53,47,315 కోట్లు అంటూ కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టి, గత ఏడాదితో పోలిస్తే ఆరు శాతం పెరిగిందని ప్రచారం చేస్తున్నారు. కానీ, ఇది బడ్జెట్ అంచనాలతో పోలిక మాత్రమే. వాస్తవంగా ఖర్చు చేసిన సవరించిన అంచనాలతో పోలిస్తే ఇది కేవలం రెండు శాతం మాత్రమే. ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి

తీసుకుంటే ఇది పెరుగుదల కాదు, ప్రజా ఖర్చుల కుదింపు. సవరించిన అంచనాల పేరుతో ప్రభుత్వం దాదాపు రూ.1,40,000 కోట్లకు పైగా నిధులను ప్రజలకు సంబంధించిన రంగాల నుంచి కత్తిరించింది. కార్పొరేట్లకు రాయితీలు.. ఈ బడ్జెట్‌లో కార్పొరేట్ పన్నుల వసూళ్లు కేవలం 11-12 లక్షల కోట్ల మధ్యే ఉన్నాయి. కానీ పరోక్ష పన్నులు, ముఖ్యంగా జీఎస్టీ 14-15 లక్షల కోట్లకు చేరాయి. అంటే ప్రభుత్వ ఆదాయానికి ప్రధాన వనరు ప్రజల ఖర్చే. రోజువారీ వినియోగ వస్తువులపై పన్నులు వేసి, ప్రజల రక్తాన్ని పీల్చే జీఎస్టీ కోట్లు అంటూ కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టి, గత ఏడాదితో పోలిస్తే ఆరు శాతం పెరిగిందని ప్రచారం చేస్తున్నారు. కానీ, ఇది బడ్జెట్ అంచనాలతో పోలిక మాత్రమే. వాస్తవంగా ఖర్చు చేసిన సవరించిన అంచనాలతో పోలిస్తే ఇది కేవలం రెండు శాతం మాత్రమే. ద్రవ్యోల్బణాన్ని పరిగణలోకి తీసుకుంటే ఇది పెరుగుదల కాదు, ప్రజా ఖర్చుల వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. కార్పొరేట్ లాభాలపై ప్రగతిశీల పన్నుల మాట ఎక్కడా లేదు. ఇది స్పష్టమైన వర్గ పక్షపాతం. అన్న ప్రశ్నలకు బడ్జెట్ స్పష్టమైన సమాధానం ఇస్తుంది. ఆ కోణంలో చూస్తే, ఈ బడ్జెట్ పేదలు, కార్మికులు, అది ఏ ప్రభుత్వానికైనా తన వర్గ స్వభావాన్ని బహిర్గతం చేసే రాజకీయ పత్రం. రైతులు, గ్రామీణ కూలీలకు సంబంధించినది కాదు.కార్పొరేట్ లాభాలకు ఎలాంటి ఇబ్బంది లేదు. పన్ను రాయితీలు, మినహాయింపులు కొనసాగుతూనే ఉన్నాయి.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకం

-చెదురుపల్లి సర్పంచ్ దన్ సింగ్ నాయక్



వెల్దండ ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికలే కీలక పాత్ర పోషిస్తాయని చెదురుపల్లి సర్పంచ్ దన్ సింగ్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సర్పంచ్ దన్ సింగ్ నాయక్, మండల యువ నాయకులు పోలే అశోక్ గార్ల ఆధ్వర్యంలో పల్లె వెలుగు దినపత్రిక '2026' నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వచ్చేలా, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసే దిశగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పల్లె వెలుగు దినపత్రిక సేకరిస్తున్న వార్తలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకొని నిష్పక్షపాత జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల పల్లె వెలుగు దినపత్రిక రిపోర్టర్ రామాంజనేయులు, జంగిలి ప్రవీణ్, ఈదమ్మ బండ తండ నేనావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన సర్పంచ్



వెల్దండ ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):

వెల్దండ మండల పరిధిలోని పలుకుతున్న గ్రామం లో సర్పంచ్ సభావాత్ రమేష్ నాయక్ శుక్రవారం అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, నిరంతరం కృషి చేస్తానని , ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం మరియు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నెరవేరుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనితా పంతు నాయక్, వార్డు సభ్యులు గోపాల్ నాయక్, శాంతి అంజ్య, శారద శ్రీను, వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వనజ, భక్య నాయక్, గోపాల్ నాయక్, రమేష్, రవి, మోత్య, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడికి ముందస్తు చర్యలు చేపట్టిన సర్పంచ్

రాష్ట్ర సర్పంచ్ల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్



వెల్దండ ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక)

రాబోయే వేసవి దృష్ట్యా వెల్దండ మండలంలోని పోతేపల్లి గ్రామంలో ఎలాంటి మంచినీటి సమస్య తలెత్తకుండా ఆ గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి తగుళ్ల కొండల్ యాదవ్ శుక్రవారం ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా, నూతనంగా జెట్ మోటార్ ను ఏర్పాటు చేయించి, పైపులైన్లను పరిశీలించి మరమ్మతులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలయ్య గౌడ్, వార్డు సభ్యులు మార్కండేయుడు, వావిళ్ళ కొండల్ యాదవ్, ఎగిరి శెట్టి శివ, ఉడుత శివా యాదవ్, అశోక్ కుమార్, సైదయ్య ఉడుత బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 80 శాతం భూములిస్తేనే పనులు

(పల్లె వెలుగు దినపత్రిక)

గతానుభవాల దృష్ట్యా తొందరపడడం లేదు. మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు పూర్తి : మంత్రి నారాయణ. మలి విడత భూసమీకరణ ద్వారా 16,667 ఎకరాలను తీసుకోవాలని నిర్ణయించామని, భూములిచ్చేందుకు రైతులు సుముఖంగానే ఉన్నారని, ఇంకా నిర్ణయించలేదని, స్టేషన్ నిర్మాణానికి డిజైన్ రూపొందుతోందని, అవసరమైన మేరకు భూములు తీసుకుంటామని చెప్పారు. 80 శాతం భూములిస్తేనే పనులు ప్రారంభమవుతాయని మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులు, జిఎడి టవర్ డయాగ్రిడ్ ఫ్యాబ్రికేషన్ పనుల పురోగతిని శుక్రవారం ఆయన పరిశీలించారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
శనివారం 07-02-2026

## దర్శకుడు శంకర్ మాతృ మూర్తి దశదిన వేడుకలు

**-ఒకే వేదికపై డా.మందక్రిష్ణ,విశారధన్ మహారాజ్**

**కల్వకుర్తి ఫిబ్రవరి 06 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**
ప్రముఖ సినీ దర్శకుడు ఎన్ శంకర్ మాతృ మూర్తి సక్కుబాయి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. హైదరాబాద్ లోని వారి నివాసంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మ శ్రీ పురస్కార అవార్డు గ్రహీత మందక్రిష్ణ మాదిగ, ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సి.హెచ్ విశారధన్ కలిసి సక్కుబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఒక అరుదైన కలయిక



చోటుచేసుకుంది. విశారధన్, మందక్రిష్ణ మాదిగ.. దారులు వేరైనా లక్ష్యం ఒకటే.. అలాంటి ఇద్దరు నాయకులు ఒకే చోట కలవడంతో దళిత బహుజన , బడుగు బలహీనవర్గాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారు ఇలాగే కొనసాగి సమాజాన్ని ఉత్తేజ పరచాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ధర్మసమాజ్ పార్టీ నాయకులు, కల్వకుర్తి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంతోనే మున్సిపల్ అభివృద్ధి:అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి



**కేసముద్రం, ఫిబ్రవరి 06**
:కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం లో 5వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ బలపరిచిన అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అయిదవ వార్డులోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, హనుమంతరావు నగర్ కాలనీలో నీటి సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత తెల్ల రేషన్ కార్డులను అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇవ్వడంతో పాటు సన్నబియ్యం కూడా ప్రభుత్వం ఇస్తుందని, డ్వాక్రా గ్రూపు మహిళలకు పావులా వడ్డీని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం మహిళల పక్షపాతిగా మహిళల అభ్యున్నతి కోసమే ప్రభుత్వం పని చేస్తుంది. కాబట్టి మహిళా ఓటర్లు అందరూ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎల్లగౌడ్, మాజీ ఎంపీటీసీ రవి నాయక్, మిట్టగడుపుల యాకూబ్, జన్ను కట్టయ్య, ఇనుముల కర్ణాకర్, యార సాగర్, షేకిడి సతీష్, వేల్పుగొండ ఏలియా, జన్ను శ్రీను, నద్దునూరి సారంగం, బంటు శ్రావణ్, జన్ను సుశీల, భోగం రమాదేవి, నద్దునూరి లక్ష్మి, గడిపల్లి యాకన్న, బంధు సోములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య గొంతు నొక్కుతున్న కూటమి ప్రభుత్వం

**-విద్యార్థి సంఘాల ఆగ్రహం**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 6**
కర్నూలు జిల్లా విద్యారంగ సమస్యల పరిష్కారానికి సంబంధించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించుకున్న విద్యార్థి సంఘాల నాయకులను ప్రభుత్వం ముందస్తుగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ



జిల్లా కార్యదర్శి రంగప్ప, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శులు విజేంద్ర, థామస్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తెల్లవారుజామున తమను ఇళ్ల నుండి బలవంతంగా తీసుకెళ్లి నందవరం పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని వారు తెలిపారు. దొంగల మాదిరిగా, నేరస్తుల మాదిరిగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించడం నేరమా అని వారు ప్రశ్నించారు. వెంటనే ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, ఆదోని మెడికల్ కళాశాలను ప్రభుత్వమే నిర్మించి ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని, జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రతి మండలానికి గురుకుల, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని, క్లస్టర్ ఉర్దూ యూనివర్సిటీ భవనాల నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలని, రాయలసీమ ఉర్దూ క్లస్టర్ యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న బీసీ ప్రొఫెసర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చంద్రబాబు నాయుడుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే కర్నూలు జిల్లా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా విద్యార్థి సంఘాలపై అణచివేతకు పాల్పడితే భవిష్యత్తులో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. వెంటనే అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలని, విద్యార్థుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు కోరారు.

# ఇరాన్‌లో కల్లోల స్థితి బైట పడే దారి?

**ఫిబ్రవరి 06(పల్లె వెలుగు దినపత్రిక):**
ఇరాన్‌లో పరిస్థితులు అల్లకల్లోలంగా ఉన్నాయి. దేశంలో వివిధ ప్రాంతాల్లో హింసాకాండ చోటు చేసుకుంటోంది. ఆందోళనకారులు, పోలీసులు చాలామంది మరణిస్తున్నారు. అవధులు తప్పిన ద్రవ్యోల్బణం ప్రజల ఆగ్రహానికి కారణం అయ్యింది. ముందు పనులను బంద్ చేశారు. ఆ తర్వాత ఆందోళనలు పెరిగాయి. మహిళలు, యువత బాగా అసంతృప్తితో రగిలిపోతున్నారు. అమెరికా ఆంక్షల కారణంగా దీర్ఘకాలం ఆర్థిక దిగ్బంధనం కొనసాగడం, ఇజ్రాయిల్, అమెరికా నేరుగా ఇరాన్ మీద దాడులకు పూనుకోవడం ఈ పరిస్థితులకు కారణం. కాని ప్రజల ఆగ్రహం అమెరికా మీద కన్నా, ఇజ్రాయిల్ మీద కన్నా, తమ స్వంత ప్రభుత్వం మీదనే ఎక్కువగా వ్యక్తం అవుతోంది. తన గూఢచర్య కార్యకలాపాల ద్వారా ఇరాన్ ప్రజల్లోకి చొచ్చుకుపోయి అక్కడ ఇరాన్ చక్రవర్తిగా (షా ఆఫ్ ఇరాన్) రెజా పెహ్లవీ ని నియమించబోతున్నట్టు అక్టోబర్ 2025 లోనే ఇజ్రాయిల్ పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఇక అమెరికా అయితే, ఇరాన్ ప్రభుత్వం ఆందోళనకారులను అణచివేయజూస్తే టెహ్రాన్ మీద బాంబుల వర్షం కురిపిస్తానంటూ ప్రకటించింది. ఇరాన్ లో చమురు కర్మాగారాల్లో పని చేస్తున్న కార్మికుల సంఘం బుషెహర్ గ్యాస్ రిఫైనరీ వర్కర్స్ యూనియన్ కు చెందిన 5000 మంది కాంట్రాక్టు కార్మికులు తమ కుటుంబాలతో సహా టెహ్రాన్ లోని జాతీయ పార్లమెంటు వద్దకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. తమ వేతనాలను పెంచాలని, మెరుగైన సర్వీసు కండిషన్లు కావాలని వారు కోరారు. కాంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పాలని వారు కోరారు. అయితే వారి న్యాయబద్ధమైన పోరాటాన్ని ఏకంగా అక్కడి ప్రభుత్వ మార్పిడి కోసం జరిగే పోరాటంగా మార్చివేయడానికి ఇజ్రాయిల్, అమెరికా కుట్ర పన్నాయి. అసలు ఇరాన్ లో ఏం జరుగుతున్నదీ అర్థం చేసుకోవాలంటే ముందు ఈ దిగువన పేర్కొన్న ఆరు అంశాలనూ అర్థం చేసుకోవాలి. వీటికి చాలా చారిత్రిక ప్రాధాన్యత ఉంది. 1979 నుంచీ ఇరాన్ అరబ్ దేశాలలో, ముస్లిం ప్రపంచంలో రాచరికాల అంతానికి జరిగిన ఉద్యమాలలో ముందుంది. పాలస్తీనా పోరాటానికి అండగా నిలిచింది. 1. నిజానికి ఇరాన్ లో విదేశీ జోక్యం కొత్త విషయం ఏమీ కాదు. 1901 నుంచీ ఇరాన్ లోని చమురు మీద బ్రిటన్ తన పెత్తనాన్ని చెలాయించింది. 1907లో బ్రిటన్, రష్యా (జారిస్టు రష్యా) ఇరాన్ మీద పెత్తనాన్ని పంచుకున్నాయి. 1921లో ఒక కుట్ర ద్వారా అక్కడ రెజా ఖాన్ సింహాసనం ఎక్కాడు. మళ్ళీ అతడికి వ్యతిరేకంగా అతని కుమారుడే 1953లో కుట్రకు పాల్పడ్డాడు. అతడే మొహమ్మద్ రెజా షా పహ్లావి (ఇతడినే షా ఆఫ్ ఇరాన్ అంటారు.) 1979లో అతడిని అయతుల్లా ఖొమేనీ నాయకత్వంలో ఇస్లామిక్ విప్లవం ద్వారా కూలదోశారు. ఇరాన్ లో మతాధికారుల పట్టు, వారి ఆధ్వర్యంలో నడిచే రాజకీయ శక్తులు బలంగా ఉండడంతో ఏప్రిల్ 1979లో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ ఏర్పడింది. డిసెంబర్ 1979లో కొత్త రాజ్యాంగం ఉనికిలోకి వచ్చింది. షా కు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో పాల్గొన్న కమ్యూనిస్టులు, అభ్యుదయ వాదులు ఈ కొత్త రాజ్యాంగం వచ్చాక పక్కకు నెట్టివేయబడ్డారు. కొంత అణచివేత కూడా వారి మీద సాగింది. నిజానికి మార్చి 1979లో అంతర్జాతీయ మహిళా దినం సందర్భంగా హిజాబ్ కు వ్యతిరేకంగా నిరసనలు పెద్ద ఎత్తున జరిగాయి. ప్రభుత్వం కూడా వారి డిమాండ్లను అంగీకరించవలసి వచ్చింది. అయితే, మళ్ళీ 1983 నుంచీ హిజాబ్ పద్ధతిని చట్టబద్ధం చేశారు. 2. ఇరాన్ లో షా కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరగడానికి ముందే, పొరుగు ఇస్లామిక్ దేశాలలో కొన్ని చోట్ల ముఖ్యమైన పరిణామాలు జరిగాయి. 1977లో పాకిస్తాన్ లో జియా ఉల్ హక్ సైనిక కుట్ర జరిగింది. ఆగస్టు 1978లో ఆఫ్ఘనిస్తాన్ లో సౌర్ విప్లవం జరిగింది. అక్టోబర్ 1978లో యెమెన్ లో యెమెనీ సోషలిస్టు పార్టీ ఏర్పడి పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ యెమెన్ ను స్థాపించింది. సోవియట్ రష్యా కు సన్నిహితం కావడంతో యెమెన్ లో చీలిక వచ్చి ఉత్తర, దక్షిణ యెమెన్ లుగా 1979 ఫిబ్రవరి-మార్చి లో చీలింది. ఇరాక్ లో జులై 1979లో సద్దాం హుస్సేన్ అధికారం చేపట్టాడు. ఆసియా నైరుతి ప్రాంతం, మధ్య ఆసియా ప్రాంతంలో రాజకీయ మార్పులు అటు, ఇటు శరవేగంగా జరుగుతూ వచ్చాయి. పాకిస్తాన్, ఇరాక్ లలో వచ్చిన మార్పులు అమెరికాకు అనుకూలంగా ఉంటేఆఫ్ఘనిస్తాన్, యెమెన్, ఇరాన్ లలో వచ్చిన మార్పులు అమెరికా కు ప్రతికూలంగా ఉన్నాయి. అందుచేత అమెరికా ఈ మూడు దేశాలలో ఏర్పడిన ప్రభుత్వాలనూ కూలదోయడానికి కుట్రలకు పూనుకుంది. 3. అమెరికా, దాని గల్ఫ్ మిత్రులు ఇరాక్ ను ఎగదోసి ఇరాన్ పై యుద్ధానికి 1980 సెప్టెంబర్‌లో పురికొల్పాయి. ఆ యుద్ధం 1988 దాకా సాగింది. సోషలిస్టు రిపబ్లిక్ గా ఉన్న దక్షిణ యెమెన్ మీదకు ఉత్తర యెమెన్ ను రెచ్చగొట్టి ఆక్రమించుకోడానికి పురికొల్పాయి. ఇక ఆఫ్ఘనిస్తాన్ లో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ నేతలను, కార్యకర్తలను అంతం చేయడానికి ముజాహిదీన్ లను ప్రోత్సహించి వారికి ఆర్థిక, సాయుధ సంపత్తిని అమెరికా సమకూర్చింది. ఇరాన్, దక్షిణ యెమెన్ దేశాలు ఈ కుట్రలను తిప్పికొట్టే పనిలో పడి తమ సామాజిక కర్తవ్యాలను నెరవేర్చడంలో బాగా బలహీనపడ్డాయి. ఇక ఆఫ్ఘనిస్తాన్ 18 సంవత్సరాలపాటు డెమొక్రటిక్ రిపబ్లిక్‌గా కొనసాగినప్పటికీ, ఏకంగా 40 సంవత్సరాల పాటు దారుణంగా అంతర్యుద్ధంలో మునిగిపోయింది. దక్షిణ యెమెన్ 1990 వరకూ కమ్యూనిస్టుల ప్రభుత్వంగా ఉండగలిగింది. ఇరాక్ తో యుద్ధం 1988లో ముగిసిన తర్వాత ఇరాన్ తీవ్రమైన ఆంక్షలను తట్టుకుంటూ ఇస్లామిక్ రిపబ్లిక్ గా కొనసాగుతోంది. 4. ఇరాన్ వరుసగా ఒక దాని వెంట ఒకటిగా సవాళ్ళను ఎదుర్కొంటోంది. అన్నింటికన్నా ప్రధానమైనది అమెరికా నుంచి. ఇరాక్‌ను ఉసిగొల్పి యుద్ధానికి కారణం అవడమే కాకుండా, ఇరాన్ లోని మాజీ రాజ వంశస్తులను బలపరుస్తూ మళ్ళీ వారికి అధికారం కట్టబెట్టాలన్న ప్రయత్నాలను అమెరికా బలపరుస్తూ వస్తోంది. ఇజ్రాయిల్ ద్వారా ఇరాన్ మీద ప్రత్యక్ష దాడులు జరపడం, విద్రోహ చర్యలకు పూనుకోవడం, శాస్త్రవిజ్ఞాన రంగంలో కీలక పాత్రలో ఉన్నవారిని, సైన్యంలో కీలకంగా ఉన్న అధికారులను అంతం చేసే కుట్రలు పన్నడం వంటివి చేసింది. 2020లో జనరల్ ఖాసిం సులేమాని, 2024లో సయ్యద్ హసన్ నస్రలావీగ్లంఆ విధంగానే హత్య గావించబడ్డారు. ఇరాన్ లో స్థావరం ఏర్పరచుకుని పాలస్తీనా కు అండగా ఉన్న హిజ్బుల్లా ను అంతం చేయడం కోసం ఇరాన్ భూతలం మీద ఇజ్రాయిల్ దాడులు చేసింది. పొరుగునే ఉన్న సిరియాలో ప్రభుత్వాన్ని కూల్చి ఉగ్రవాద సంస్థ అయిన ఆల్-ఖైదా మాజీ నాయకుడిని సిరియా అధ్యక్షుడిగా నియమించింది. షా ను గద్దె దింపిన తర్వాత అతడి కుమారుడు రెజా పహ్లావి యూరప్ లో ఆశ్రయం పొందాడు. తర్వాత అమెరికా అండ సంపాదించాడు. షా కు చెందిన గ్రూపు ఇరాన్ లో అధికారం ఎలాగైనా తిరిగి సంపాదించాలని ప్రయత్నిస్తూనే వుంది. 2009లో ఇరాన్ లో గ్రీన్ మూవ్‌మెంట్ లో అంతర్భాగమై ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న మహమ్మద్ అహ్మది నెజాద్ కు వ్యతిరేకంగా పని చేశారు. రెజా పహ్లావి ప్రస్తుతం లాస్ ఏంజెల్స్‌లో నివాసం ఉంటున్నాడు. ఇరాన్ ప్రభుత్వం రిపబ్లిక్‌గా కొనసాగుతున్నప్పటికీ, అక్కడి ఆస్తిపర వర్గాలతో కొంతమేరకు రాజీపడి వ్యవహరించింది. 1989లో అయతుల్లా ఖొమేని మరణం తర్వాత ఇరాన్ ఐఎంఎఫ్ రుణం తీసుకుని వ్యవస్థీకృత సర్దుబాట్లకు పూనుకుంది. 1979 తర్వాత ఇస్లామిక్ చట్టాలకు



కట్టుబడి సాంఘిక సంక్షేమ విధానాలను అమలు చేయడానికి ప్రయత్నించినప్పటికీ, క్రమంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగం అయింది. దానికి తోడు అమెరికా, యూరప్ దేశాలు విధించిన ఆంక్షలు మెజారిటీ ఇరానియన్ల పాలిట పెను శాపాలుగా మారాయి. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలనుండి పొంచివున్న ప్రమాదం వలన ఇరాన్ సైనిక వ్యయాన్ని కూడా చాలా ఎక్కువ స్థాయిలో చేపట్టవలసి వచ్చింది. దాదాపు 25 శాతం జిడిపి మిలిటరీ వ్యయానికే ఖర్చవుతూ వచ్చింది. ఐఎంఎఫ్ ఆదేశించిన నయా ఉదారవాద విధానాలు కూడా తోడై ఇరాన్ ప్రభుత్వం ప్రజల నుండి పలుమార్లు నిరసనలను ఎదుర్కోవలసి వచ్చింది. 2017-18లో (ద్రవ్యోల్బణానికి, సబ్సిడీ కోతలకు వ్యతిరేకంగా), 2019లో (చమురు ధరల పెంపునకు వ్యతిరేకంగా) 2025లో (బేకరీల యజమానుల నిరసనలు) 2025-26 (మండిపోతున్న ధరలకు, రియాల్ పతనానికి వ్యతిరేకంగా) నిరసనలు జరుగుతూ వచ్చాయి. 5. అయితే, ఈ నిరసనలను తమకు అనుకూలంగా, ప్రభుత్వాన్ని కూలదోసే దిశగా మార్చడానికి ఇజ్రాయిల్, అమెరికా వాటిలో పెద్ద ఎత్తున కుట్రపూరితంగా జోక్యం చేసుకున్నాయి. రియాల్ విలువ డాలర్ తో పోల్చితే ఏకంగా 70 శాతానికి పైగా పడిపోయింది. ఆహార వస్తువుల ధరలు 60 శాతం పెరిగిపోయాయి. ప్రజల్లో, వ్యాపార వర్గాల్లో అసంతృప్తి విపరీతంగా పెరిగింది. అది నిరసనలకు, సమ్మెలకు దారి తీసింది. కాని అమెరికా, ఇజ్రాయిల్ గూఢచర్య విభాగాలు సిఐఎ, మొస్సాద్ ఏజంట్లు ఉద్యమాలలో చొరబడి శాంతియుత నిరసనలను కాస్తా విద్రోహ చర్యలుగా దిగజార్చాయి. పోలీసు, సైనికాధికారుల్లో 100 మందికి పైగా మరణించారు. పౌరులమీద కూడా బాగా దగ్గర నుంచి కాల్పులు జరిగాయి. ఈ అల్లర్లను రెచ్చగొట్టి ఇంటర్నెట్ ద్వారా ప్రచారం పెంచి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నాలు జరిగాయి. కాని ప్రభుత్వం ఆ కుట్రను ప్రస్తుతానికి తిప్పికొట్టగలిగింది. ట్రంప్ ముందస్తుగా ప్రకటించినట్టు టెహరాన్ మీద బాంబు దాడులు జరపడం లేదని, పౌరుల మరణాలు తగ్గిపోయాయని ప్రకటించి వెనక్కి తగ్గాడు. 6. ఇరాన్ లోని ప్రతిపక్షాలు కూడా రోడ్ల మీదకు వచ్చి ఆందోళనల్లో భాగం పంచుకున్నాయి. కాని వాటంతట అవే అధికారాన్ని చేజిక్కించుకోగల శక్తి సామర్థ్యాలు వాటికి లేవు. జరుగుతున్న ఆందోళనలన్నీ తన పనుపునే జరుగుతున్నట్టు షా కుమారుడు రెజా పహ్లావి ప్రకటించుకుంటున్నాడు. ఇందోళనలు పూర్తిగా చప్పబడిపోకముందే అమెరికా, ఇజ్రాయిల్ టెహ్రాన్ మీద దాడులకు దిగే అవకాశాలు లేకపోలేదు. ఇరాన్ ప్రజలు తమ దేశం మీద ఎవరు దాడి చేసినా హర్షించే పరిస్థితి లేదు. కాని వారి తక్షణ మనుగడకు సంబంధించిన సమస్యల తీవ్రత వారిని ప్రధానంగా వెన్నాడుతోంది. దాని నుండి ఉపశమనం పొందాలంటే ఇరాన్ మీద విధించిన ఆంక్షలను ఉపసంహరించడం వెంటనే జరగాలి. అంటే ఇరానియన్లకు ఉపశమనం కలిగేది అమెరికా చేసే బాంబు దాడుల వలన కాదు. అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయడం ద్వారా వారికి ఉపశమనం కలుగుతుంది. ఇప్పుడు అదే మూడవ ప్రపంచ దేశ ప్రజలందరూ డిమాండ్ చేయాలి.

# సచివాలయ ఉద్యోగులపై ఒత్తిడి తగ్గించాలి

**ఫిబ్రవరి 06(పల్లె వెలుగు దినపత్రిక):**
గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్. ఏకీకృత కుటుంబ సర్వేతో ఎదుర్కొంటున్న ఒత్తిడిని తగ్గించాలని, రోజువారీ అమలు సాధ్యం కాని టార్గెట్లతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించాలని ప్రభుత్వాన్ని గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర కమిటీ కోరింది. ఒత్తిడి లేకుండా సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలంది. ఈ మేరకు ఆ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్‌కు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్‌డి జాని పాషా, బి అకమ్మరావు శుక్రవారం వినతిపత్రాన్ని సమర్పించారు. ఏకకాలంలో జాబ్‌చార్ట్ ప్రకారం విధులు, సర్వేలు, బిఎల్ఒ విధులతోపాటు అధికారులు అప్పగిస్తున్న ఇతర విధులు నిర్వహిస్తున్న పరిస్థితుల వల్ల తీవ్ర ఒత్తిడికి గురై ఇటీవల పదుల సంఖ్యలో మరణించిన




ఉద్యోగుల వివరాల గురించి వినతిపత్రంలో పేర్కొన్నారు. ఉద్యోగులకు ఒత్తిడి నుంచి, క్షేత్ర స్థాయిలో అధికారుల వేధింపుల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. న్యాయబద్ధంగా అందించాల్సిన నోషనల్ ఇంక్రిమెంట్లు, ఆరేళ్లపాటు ఒకే కేడర్లో పని చేస్తున్న ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని,

ఉద్యోగోన్నతులు కల్పించాలని, పండగలు, ఆదివారాల్లో సెలవుల్లో అత్యవసరం కాని పరిస్థితుల్లో ఎటువంటి విధులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పని వేళలు కాని సమయాల్లో టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి స్పందిస్తూ.. ఉద్యోగులపై ఒత్తిడి తగ్గిస్తూ ఏకీకృత కుటుంబ సర్వే క్షత్ర స్థాయిలో అధికారుల వేధింపుల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. న్యాయబద్ధంగా అందించాల్సిన నోషనల్ ఉద్యోగులకు స్పెషల్ గ్రేడ్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఉద్యోగోన్నతులుగడువు పొడిగిస్తామని, సర్వే సమస్యలతోపాటు, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## జాటోత్ సాలమ్మ దశ-దిన కర్మలో పాల్గొన్న సర్పంచ్ కృష్ణ నాయక్



**నూతనకల్ మండలం పల్లె వెలుగు ఫిబ్రవరి 5**

సోమ్లాతండా గ్రామ పంచాయతీ (జాటోత్ తండ) గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జాటోత్ హేమ నాయక్ గారి అమ్మ జాటోత్ సాలమ్మ గారి దశ-దిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బక్క హేమ్లాతండా గ్రామ సర్పంచ్ ఎగుగులోత్ క్రిష్ణ నాయక్ గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దసర్ర నాయక్, మూడ్ చందు నాయక్ లావుడియా లవకుశ నాయక్, పత్తులోతు బాల్సింగ్ నాయక్,సికిందర్ నాయక్, మూడు వీరన్న నాయక్, దేవేందర్ నాయక్, సురేష్ నాయక్, గుగులోత్ కృష్ణ నాయక్, తుంగతుర్తి నియోజకవర్గ టీపీసీసీ సోషల్ మీడియా మూడ్ మోహన్ నాయక్ .. తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ లో అభివృద్ధి పనులకు భారీ ఊతం




**నిజామాబాద్, ఫిబ్రవరి 06**



రూ.600 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు సీఎం శంకుస్థాపన నిజామాబాద్ వ్యవసాయం దేశానికే ఆదర్శం. ప్రజాపాలనప్రగతి బాట సభలో ప్రసంగంనిజామాబాద్ జిల్లా ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గానికి రూ.200 కోట్ల చొప్పున మొత్తం రూ.600 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కూళ్ల ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన ఆయనడ తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. ఈ సందర్భంగా ఇందూరు జిల్లా మహిళా సమాఖ్యకు చెందిన 1,614 స్వయం సహాయక సంఘాలకు రూ.200 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కును సీఎం అందజేశారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి మారుపేరని, ఇక్కడి రైతులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని సీఎం పేర్కొన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, అవసరమైన అదనపు నిధులు మంజూరు చేయడానికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. జిల్లా అభివృద్ధికి నూటికి నూరు శాతం ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. - శంకుస్థాపన చేసిన ప్రధాన అభివృద్ధి పనులు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ యూనివర్సిటీ, డిచ్‌పల్లిలో రూ.20 కోట్లతో ఎస్సీ బాలురు, బాలికల హాస్టళ్ల నిర్మాణం, ఇందల్‌వాయిలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సిబ్బంది నివాస గృహాలు, అదనపు సౌకర్యాల నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే తెలంగాణ యూనివర్సిటీలో రూ.8.60 కోట్లతో బాలికల హాస్టల్, రూ.1.36 కోట్లతో ఇండోర్ స్టేడియం, రూ.43 కోట్లతో ఆడిటోరియం, పరిపాలనా భవనం, సీఎస్ఈ భవనాల విస్తరణ పనులు, రూ.18 కోట్లతో నిర్మించిన సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేశారు. ఇదే విధంగా రూ.21 కోట్ల వ్యయంతో లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం తెలిపారు. ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన అనంతరం డిచ్‌పల్లి మండలం బర్దిపూర్ గ్రామంలో ఏర్పాటు గాంధీనగర్‌బినోలా, పీడబ్ల్యూడీ & జేఎన్ఎన్ రోడ్డుసిరన్‌పల్లినిజాంపూర్ సహాయక సంఘాలకు రూ.200 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కును సీఎం అందజేశారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి మారుపేరని, ఇక్కడి రైతులు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని సీఎం పేర్కొన్నారు. మార్గాల్లో రోడ్ల వెడల్పు పనులు చేపట్టనున్నారు. ఈ సభలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాన్యులను సర్దుకుపొమ్మంటున్నారు

**పల్లె వెలుగు ఫిబ్రవరి 6**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం విలేఖరుల సమావేశంలో చెప్పిన మాటలు, చేసిన ఆరోపణలను బట్టి... రాష్ట్ర ప్రజలు పుట్టెడు కష్టాలలో ఉన్నారని ఎవరైనా నమ్మాల్సిందే! అంతేకాదు, గత ఎన్నికలలో కూటమి నాయకుల మాటలు నమ్మి ప్రజలు ఆయనకు 11 సీట్లే ఇచ్చి అన్యాయం చేశారన్న భావన కూడా కలుగుతుంది. 30 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్న తన కలలను కూటమి నాయకులు కల్లబొల్లి కబుర్లతో కల్లలు చేశారన్న ఉక్రోషం కూడా ఆయన మాటల్లో కనిపించింది. సుదీర్ఘంగా 2 గంటలా 43 నిమిషాల పాటు సాగిన విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలన్నీ నిజమా? అన్న అనుమానం కించిత్ కూడా రాకుండా ఆయన తనలోని నటనా కౌశలాన్ని ప్రదర్శించారు. గతంలో కేసీఆర్ ఒక్కరే ఇలా గంటలకొద్దీ విలేఖరుల సమావేశాలు నిర్వహించేవారు. అయితే, ఆయన మధ్య మధ్యలో పిట్ట కథలు చెబుతూ విలేఖరులకు బోర్ కొట్టకుండా ఉత్తేజపరిచేవారు. ఈ చాతుర్యం జగన్‌లో లేనందున సదరు సమావేశానికి హాజరైన విలేఖరులకు కచ్చితంగా బోర్ కొట్టి ఉంటుంది. అయినా ఆయన తాను చెప్పాలనుకున్న వాటిని చిత్ర విచిత్ర హావభావాలతో చెప్పుకొన్నారు. ఒక నార్సిసిస్టిక్ పర్సనాలిటీ నోటి వెంట వెలువడిన అసత్యాలను, అర్ధసత్యాలను పట్టించుకోవడం ఎందుకులే అనుకోకుండా కూటమి ప్రభుత్వంలోని పలువురు మంత్రులు ఆ వెంటనే స్పందించి జగన్‌రెడ్డికి బదులిచ్చారు. ఇంతవరకు జగన్‌రెడ్డి సక్సెస్ అయ్యారు. అయితే, జగన్‌రెడ్డి తనలోని అక్కసును దాచుకోకుండా మధ్య మధ్యలో వెళ్లగక్కారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పి.కృష్ణయ్యను, ఆయన బంధువు గోపీనాథ్ జెట్టి అనే ఐజీ స్థాయి అధికారిని 'వాడూ వీడూ' అని సంబోధించడం ద్వారా తనలోని కక్షను ఆయన ప్రదర్శించారు. ఇదే పని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ చేసి ఉంటే బీసీ వర్గానికి చెందిన, అది కూడా యాదవ కులానికి చెందిన అధికారులను అవమానించారని నీలి మీడియా, కూలి మీడియా గగ్గోలు పెట్టి ఉండేది. గత ప్రభుత్వంలో హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా అవినీతికి పాల్పడిన ఆరోపణలపై ఒకరిద్దరు అధికారులు విచారణ ఎదుర్కొంటున్న నేపథ్యంలో... 'దళిత అధికారులపై కక్ష ఏమిటి?' అని ఇదే నీలి, కూలి మీడియా వాపోవడం చూశాం. జగన్మోహన్‌రెడ్డి తనలోని నటనా కౌశలాన్ని ఎంతలా బయటకు తీసినా మధ్య మధ్యలో తన నిజ స్వరూపాన్ని దాచుకోలేకపోతున్నారు. ఫలితంగా అవతలి వారిని ఏక వచనంతో 'వాడూ వీడూ' అనీ సంబోధిస్తుంటారు. విలేఖరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన మాటలను ఎంత మంది నమ్మారో తెలియదుగానీ... విలేఖరులు మాత్రం బాధితులయ్యారు. జగన్మోహన్‌రెడ్డి ఉపన్యాసం మొదలుపెడితే ఎంత తొందరగా వదిలిపెడతారా? అని ఎదురుచూస్తానని ఆయన పార్టీకే చెందిన మాజీ మంత్రి పేర్ని నాని ఎక్కడో చెప్పినట్టు గుర్తు! సొంత పార్టీ వారే భరించలేని ఆయన ఉపన్యాసాలను విలేఖరులు నిర్బంధంగా భరించాల్సి రావడం విషాదమే!బొక్కలో వేయాల్సింది ఎవరిని? జగన్ నోటి వెంట వెలువడిన కొన్ని ఆణిముత్యాల గురించి ఇప్పుడు చర్చించుకుందాం! ఎన్నికల హామీలు నెరవేర్చకుండా మోసం చేస్తున్నందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుతున్నారు. నిజంగా అలా చేయవలసి వస్తే ఈ దేశంలో ఒక్క రాజకీయ నాయకుడు కూడా బయట తిరగలేరు. అందరూ జైల్లోనే ఉండాలి. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా అధికారం అనుభవించిన జగన్‌రెడ్డి కూడా అమలు చేయలేకపోయిన ఎన్నికల హామీలు ఎన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనది మద్య నిషేధం! ఎన్నికల సందర్భంగా అధికారంలోకి రావడంకోసం ప్రజలు కోరుకున్నా కోరుకోకపోయినా నోటికొచ్చిన వాగ్దానాలు చేయడం మన దేశంలోని నాయకులకు పరిపాటి అయింది. అధికారం అప్పగిస్తే స్వర్గాన్ని దివి నుంచి భువికి తీసుకు వస్తామని చెబుతారు. అందరికీ అన్నీ ఉచితంగా ఇస్తామని చెబుతారు. నిజానికి ప్రజలు అవేవీ నమ్మరు. అప్పటి పరిస్థితులను బట్టి తాము ఎవరికి ఓటు వేయాలో వారికే వేస్తారు. అధికారంలో ఉన్న పార్టీపై కోపం ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీని ఎంచుకుంటారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇదే చేశారు. జగన్‌రెడ్డి పాలనలో దిమ్మ తిరిగి బొమ్మ కనపడటంతో 164 సీట్లలో కూటమిని గెలిపించి, జగన్‌రెడ్డికి 11 సీట్లే ఇచ్చారు. ప్రజల తీర్పు ఈ విధంగా ఉండబోతోందని చంద్రబాబుగానీ, జగన్‌రెడ్డిగానీ ఊహించలేదు. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న ఆరాటంతో ప్రజలు కోరుకోకపోయినా చంద్రబాబు అనవసర వాగ్దానాలు చేశారు. అయితే ప్రజలు వాటిని నమ్మి ఆయన పార్టీకి ఓట్లు వేయలేదు. 2019 ఎన్నికల్లో నమ్మి అధికారం కట్టబెడితే జగన్‌రెడ్డి అరాచకంగా పాలించారన్న కోపంతోనే ప్రజలు కూటమికి కనీవినీ ఎరుగని మెజారిటీ ఇచ్చారు. ఈ వాస్తవాన్ని విస్మరించి, హామీలు అమలుచేయనందుకు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను బొక్కలో వేయాలని జగన్‌రెడ్డి కోరుకోవడం విడ్డూరంగా ఉంది. అవినీతి ఆరోపణలపై కొంత కాలం జైలు జీవితం గడిపిన జగన్‌రెడ్డి తనవలే మిగతా నాయకులు కూడా జైలు జీవితం గడపాలని కోరుకుంటున్నట్టు ఉంది. అందుకే కాబోలు, తాను అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబును తాడూ బొంగరం లేని స్కిల్ కేసులో జైల్లో పెట్టించారు. హామీలు అమలు చేయని వారిని బొక్కలో వేయాలన్న జగన్‌రెడ్డి ఫిలాసఫీ ప్రకారమైతే ఓటర్లను కూడా జైల్లో పెట్టాలి. ఎన్నికల సందర్భంగా చాలామంది అన్ని పార్టీల నుంచీ డబ్బు తీసుకుంటున్నారు. చివరికి ఏదో ఒక పార్టీకే ఓటేస్తున్నారు కదా? డబ్బు తీసుకొని ఓటు వేయకపోవడం నేరమే కదా? తమకు ఇష్టం లేని పార్టీ నుంచి డబ్బు తీసుకోకూడదు కదా? యథా రాజా తథా ప్రజా అన్నట్టుగా ఇప్పుడు అందరూ తప్పు చేస్తున్నారు. అధికారంలోకి రావాలన్న తపనతో నాయకులు అలవికాని హామీలు ఇస్తుండగా, మా ఓటు మీకే అని నమ్మబలికి అన్ని పార్టీల నుంచి ప్రజలు డబ్బు తీసుకుంటున్నారు. ఎవరు ఎవరిని మోసం చేశారంటే ఏం చెప్పగలం? ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌ను బొక్కలో వేయాలన్న జగన్ డిమాండ్‌ను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదు. రాజకీయ నాయకుల మాటలు తాము చేసేది సంసారం, ఇతరులు చేసేది వ్యభిచారం అన్నట్టుగా ఉంటాయి. ఈ విషయంలో జగన్‌రెడ్డి మాత్రం పీహెచ్‌డీ చేశారు. రాజకీయ నాయకుడిగా ఆయనకు ఉన్న అనుభవం తక్కువే. అయినప్పటికీ సుదీర్ఘ అనుభవం ఉన్నవారు కూడా ఆయన ముందు దిగదుడుపే. అధికారంలో ఉన్నప్పుడు ఆయినదానికీ కానిదానికీ కేసులు కట్టించి గిట్టనివారిని జైళ్లలో కుక్కిన ఆయన... ఇప్పుడు తన వాళ్లను వెనకేసుకురావడానికి విఫలయత్నం చేస్తున్నారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు మద్యం సరఫరాలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన విషయం అందరికీ తెలిసిందే! అయినా... 'మద్యం విషయంలో కేసు పెట్టడానికి ఏముంది? ఏమీ జరగని చోట కేసు కట్టి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్ కసిరెడ్డి వంటి వారిని జైల్లో పెట్టడం ఏమిటి?' అని అమాయకంగా ప్రశ్నించే ప్రయత్నం చేయడమే జగన్‌రెడ్డిలోని గడుసుదనానికి నిదర్శనం. ఈ కేసులో తీగ లాగుతున్న కొద్దీ డొంకలు కదులుతున్నాయి. మద్యం కుంభకోణం మూలాలు తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్నాయని ప్రస్తుతానికి ప్రాథమిక ఆధారాలు లభించాయి. ఈ కేసు లోతుల్లోకి వెళుతున్న కొద్దీ దర్యాప్తు అధికారులకు కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. పేద ప్రజలకు నాసిరకం మద్యం సరఫరా చేసి వారి ఆరోగ్యంతో ఆటలాడుకున్న పాలకుల వికృత మనస్తత్వానికి ఈ కేసు ఒక మచ్చు తునక. దేశ చరిత్రలో ఈ స్థాయిలో మద్యం కుంభకోణం జరగలేదని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడిన ఈ వికృత క్రీడలో ఎందరినో పావులుగా చేశారు. వేల కోట్లను దోచుకున్నారు. ఈ క్రమంలో కొంత మంది ముఖ్య నాయకుడిని కూడా మోసం చేశారు. ఈ జాబితాలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. జగన్‌రెడ్డికి తెలియకుండా చెవిరెడ్డి కొన్ని వందల కోట్లు నొక్కేశారన్నది అధికారుల సమాచారం. ఈ కారణంగానే ప్రస్తుతం జైల్లో ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిని బెయిలుపై బయటకు తీసుకురావడానికి జగన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదట! జగన్‌రెడ్డి కోసం తాము ఈ పాపం చేస్తే ఆయనే పట్టించుకోవడం లేదని చెవిరెడ్డి కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఈ కేసులో మరికొంత మంది ఇతర నిందితులు కూడా జగన్‌రెడ్డి తమను పట్టించుకోవడం లేదని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. ఈ కేసులో ఇంకెన్ని లోతులు ఉన్నాయో దర్యాప్తు అధికారులకే అంతుపట్టడం లేదు. ఇంతటి భారీ కుంభకోణంలో కూడా అసలు కేసు ఎక్కడుంది? అని జగన్‌రెడ్డి ప్రశ్నించడం అంటే అది గడుసుదనం కాక మరేమిటి? మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులను కూడా జగన్ వెనకేసుకువచ్చే ప్రయత్నం చేశారు. ముందస్తు బెయిలు ఇవ్వడానికి సుప్రీంకోర్టు సైతం నిరాకరించినప్పటికీ పిన్నెల్లి సోదరులను అన్యాయంగా ఇరికించారని జగన్‌రెడ్డి చెబుతున్నారుగానీ... అధికారంలో ఉన్నప్పుడు వారు సాగించిన అరాచకాలను ప్రజలందరూ చూశారు. అధికారం శాశ్వతం అని నమ్మడం వల్లనే అధికారం పోయాక కేసులు తలకు చుట్టుకుంటున్నాయి. జగన్‌రెడ్డి 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆయనతో పాటు ఆయన చుట్టూ ఉన్నవారు కూడా నమ్మారు. అందుకే హద్దు మీరి ప్రవర్తించి ఇప్పుడు తిప్పలు పడుతున్నారు. ఇప్పుడు



కూటమికి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలూ అదే బాటలో పయనిస్తున్నారు. అది వారి ఖర్మ. ఎప్పుడో ఒకప్పుడు పాపం పండుతుంది. విలేకరుల సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పిన రెండు అంశాలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయి. కోటానుకోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయంలో కూడా ఆయన అబద్ధాలను అలవోకగా చెప్పారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడికి కూడా అపచారం తలపెట్టిన వారిని వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయడం మహా పాపం. భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన తిరుమల లడ్డూ తయారీకి నాసిరకం నెయ్యి వాడిన విషయమై జగన్‌రెడ్డి చేస్తున్న వాదన రోతగా ఉంది. నాసిరకం నెయ్యి కొనుగోలులో ఎవరి పాత్ర ఏమిటి? ఎంత? అనేది సుప్రీంకోర్టు నియమించిన సిట్ నిర్ధారిస్తుంది. ఇప్పటివరకు సిట్ జరిపిన దర్యాప్తు ప్రకారం భోలే బాబా డెయిరీ నుంచి నెయ్యి సేకరించడంలో అవకతవకలు జరిగాయని నిర్ధారణ అయింది. అందుకు ఎవరు బాధ్యులు అన్నది తేలాల్సి ఉంది. తిరుమల లడ్డూ కోసం గతంలో చిత్తూరు డెయిరీతోపాటు ఒకటి రెండు సహకార డెయిరీల నుంచి మాత్రమే నెయ్యిని సేకరించేవారు. ఈ నిబంధనలను జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటైన పాలకమండలి సవరించింది. ఈ కారణంగానే వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న డెయిరీలకు కూడా టెండర్లలో పాల్గొనే అవకాశం లభించింది. ఇక్కడే అవినీతికి బీజం పడింది. భోలే బాబా డెయిరీ రంగప్రవేశం చేయగలిగింది. ఈ నిబంధనల సవరణ కూడా విచిత్రంగా జరిగింది. పాలకమండలి ముందుకు ఈ సవరణలకు సంబంధించిన తీర్మానం రాలేదు. తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేయడానికి దాఖలైన టెండర్లను ఆమోదించే తీర్మానం మాత్రమే నాటి పాలకమండలి సమావేశంలో చర్చకు వచ్చింది. తీర్మానం ప్రతులను సభ్యులందరికీ ఇవ్వరు. చైర్మన్, కార్య నిర్వహణాధికారి వద్ద మాత్రమే అవి ఉంటాయి. ఆ రోజు టెండరు ఖరారు చేయాల్సిన తీర్మానాన్ని పక్కన పెట్టి... నెయ్యి సేకరణ విధానంలో మార్పులు చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తూ తీర్మానం చేశారు. ఇందుకోసం ఏర్పాటైన కమిటీలో ప్రస్తుతం బోర్డు సభ్యులుగా ఉన్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కృష్ణమూర్తి ఉన్నారు. పోటీతత్వం పెరగడానికి వీలుగా నిబంధనలను సడలించాలన్నదే తమ ఉద్దేశమని అప్పటి అధికారులు చెబుతున్నారు. అయితే... బోర్డు ముందుకు వచ్చిన తీర్మానం ఒకటి కాగా, ఆమోదం పొందిన తీర్మానం మరొకటి కావడమే అనుమానాలకు తావిచ్చేలా ఉంది. ప్రస్తుతం కార్యనిర్వహణాధికారిగా ఉన్న అనిల్ సింఘాల్ అప్పుడు కూడా కార్యనిర్వహణాధికారిగానే ఉన్నారు. జరిగిన దానికి ఆయన కూడా సంజాయిషీ ఇవ్వాల్సి ఉంటుంది. భోలే బాబా డెయిరీకి అర్హత లేకపోయినా.... అర్హత కల్పించిన అధికారులు ఎవరు? వారి వెనుక ఎవరున్నారు? అనేది ఇప్పుడు తేలాల్సి ఉంది. తిరుమల లడ్డూ పవిత్రత, విశిష్టతను దెబ్బతీసే ప్రయత్నం చేసిన వారినెవరినీ క్షమించకూడదు. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నది సుప్రీంకోర్టు నియమించిన దర్యాప్తు కమిటీ అన్న వాస్తవాన్ని విస్మరించి జగన్‌రెడ్డి... సిట్ సభ్యుడైన గోపీనాథ్ జెట్టిని 'వాడూ వీడూ' అని చులకన చేసి మాట్లాడారు. గోపీనాథ్ జెట్టిని రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయలేదు. సుప్రీంకోర్టు సూచన మేరకు సీబీఐ ఎంపిక చేసుకుంది. అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి వేసిన పిటిషన్ ఆధారంగానే సుప్రీంకోర్టు సిట్‌ను ఏర్పాటు చేసింది. అప్పట్లో వైవీ సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేసిన చిన్న అప్పన్న గురించి జగన్‌రెడ్డి చెప్పిన కథ కూడా వింతగా ఉంది. అప్పన్న ప్రస్తుతం తెలుగుదేశం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వద్ద పనిచేసేవారని ఆయన చెప్పుకొచ్చారు. నాసిరకం నెయ్యి సరఫరా జరిగిన సమయంలో ప్రభాకరరెడ్డి వైసీపీ ఎంపీగా ఉన్నారు. అప్పుడు ఆయన తెలుగుదేశం పార్టీలోనే లేరు. సదరు అప్పన్నను ఢిల్లీ ఏపీ భవన్‌లోనూ, ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డి వద్ద పీఏగా నియమించడం కూడా జగన్‌రెడ్డి హయాంలోనే జరిగాయి. వాస్తవం ఇది కాగా, ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డి హస్తం ఉందని ఇప్పటివరకూ ఎవరూ ఆరోపించలేదు. నాసిరకం నెయ్యి సరఫరా చేయడం మాత్రం నిజం అని ప్రస్తుతానికి రుజువైంది.

సంపాదకీయం

# సైన్సుకు దేశంలో గడ్డుకాలం!




పల్లె వెలుగు ఫిబ్రవరి 6

భారత ప్రభుత్వం వారి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి- ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (ఐఎన్ఎస్ఎ) నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎఎస్ఐ). ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్). ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం! అంతేకాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞుల్ని గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) అవార్డులు ప్రకటించదు. కానీ, మొదటి రెండు దేశవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాల్లో కొన్ని వందల సంఖ్యలో ప్రతియేటా అవార్డులు ప్రకటిస్తోంది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్‌లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందుత్వ ఎజెండాను అమలు పరచాలనుకుంటున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విజ్ఞాన్ ప్రసార్ లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది. అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గనక, ఆయనపై ఉన్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలు మూసివేయడం, వాటికి ప్రతియేటా ఇవ్వాల్సిన నిధులు అందివ్వకపోవడం చేస్తున్నారమో! ఇప్పటికే జవహర్ లాల్ నెహ్రూ మ్యూజియం పేరు మార్చి-పి.యం. మ్యూజియం -అని ప్రకటిం చడం మనకు తెలుసు ఇంతటితో ఆగకుండా ప్రతియేటా శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దుచేసింది. 2022లో సుమారు మూడు వందల సైన్స్ అవార్డులను రద్దుచేసిన శాస్త్ర,సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగు వేసి, తొంభై రెండు సైన్స్ అవార్డుల్ని రద్దుచేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు. కేంద్ర ప్రభుత్వ నిధులు అందుకుంటున్న అకాడెమీలు ఇచ్చే అవార్డులు ఇకపై కొనసాగించరాదని ఈ ఆరెస్సెస్- బీజేపీ ప్రభుత్వం భావించింది. యువ శాస్త్రవేత్తలు, సైన్సు టీచర్లు, లెక్చరర్లు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి కలిగిన సైంటిస్టుల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. తమకు దక్కాల్సిన గుర్తింపుల్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పనిచేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడడం, పెద్దఎత్తున తమ నిరసనలు తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు ఏ విషయంలో చీమకుట్టింది గనుకా? గతంలో పద్మశ్రీలు, పద్మ భూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డుల్ని (అవార్డు వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పికొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గుపడ లేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుందీ? ఇక మిగిలింది ఒక్కటే ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవగూడదు అని చట్టం తీసుకురావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటీ? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగానే ఈ కింది చట్టాలు తేగలరు. 1.దేశంలో ప్రశ్న బతికి ఉండకూడదు. 2.దేశంలో వైజ్ఞానిక స్పృహ ఉండకూడదు. 3.గత జ్ఞాపకాలు ఎవరికీ ఉండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయగూడదు. 4.ప్రభుత్వం వారి 'మన్ కీ బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ ఉండాలి. 5.'దేశంలో మేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం' అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరు మెదపకూడదు.గమ్మున కూర్చోవాలి. 6.'మైనార్టీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని' అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి. 7.'బేటీ బచావో..బేటీ పడావో'- నినాదాన్ని ప్రతి ఊర్లో సందుగొందుల్లో గొంతెత్తి నినదించాలి. 8.దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం చేశారని తెలిసినా నోరు విప్పగూడదు. 9.అమెరికా పర్యటనలో వైట్‌హౌజ్‌లో జరిగిన ప్రెస్‌మీట్ భారతదేశంలో జరుగుతున్న హిందుత్వ ఆఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలన మీద విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధాన మివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో ఉందని' మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించ గూడదు. 10.వాషింగ్టన్ డి.సి. ప్రధాన వీధుల్లో భారతదేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏడుపు మొహం వేసుకుని రాలేదా? దానిగురించి ఎక్కడా మాట్లాడకూడదు. 11.అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయనగారు అక్కడ తిరగ లేదా? అంత పెద్ద స్థాయిలో ఉన్న వాడికి లేని సిగ్గు సామాన్య మానవులం మనకు భారత ప్రధాని పట్ల అక్కడి ప్రభుత్వం గౌరవంగా వ్యవహరించి నట్లయితే భారతసంతతికి చెందిన అమెరికా పౌరుల నుండి అమెరికా ప్రభుత్వానికి మద్దతు బలంగా ఉంటుంది కదా?జనవరిలో జరగాల్సిన సైన్స్ కాంగ్రెస్‌కు అన్ని రకాల . ఈ రకంగా కూడా భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మీద నేటి మోడీ ప్రభుత్వం ఉక్రోషం వెళ్లగక్కుకుంది.

# మైనార్టీలను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర

పల్లె వెలుగు ఫిబ్రవరి-6

నీట్ పరీక్షలు రాసి ప్రతిభ ఆధారంగా, కౌన్సెలింగ్ ద్వారా శ్రీ మాతా వైష్ణోదేవి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎక్సిలెన్స్ లో కొందరు ముస్లింలు సీట్లు సంపాదించారు. అయితే అందులో మెజార్టీ సీట్లు జమ్మూ కశ్మీర్ కు చెందిన మైనార్టీలు దక్కించుకోవడం కొందరికి నచ్చలేదు. ఫలితం.. ఆ మెడికల్ కళాశాల గుర్తింపును రద్దు చేసే వరకు పరిస్థితి వెళ్లింది. అయితే ఆ విద్యార్థులకు ఇతర మెడికల్ కాలేజీల్లో సీట్లు సర్దుబాటు చేస్తామని అధికార యంత్రాంగం చెబుతున్నా.. ఇక్కడ మైనార్టీ విద్యార్థుల పట్ల వివక్ష అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలోని అనేక ఘటనలను పరిశీలిస్తే.. మైనార్టీలను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రలో ఇది ఒక భాగం మాత్రమేననే అనుమానం వ్యక్తమవుతున్నది. అయితే ఇక్కడ విద్యార్థుల ప్రతిభ, అర్హత కంటే మతపరమైన విభజన రేఖలు గీసి.. వివక్ష చూపడం ఎలా సమంజసమో వారికే తెలియాలి.ఇది కేవలం 50 మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన విషయమే కాదు.. రాజ్యాంగం కల్పించిన విద్యాహక్కుకు ముప్పు వాటిల్లే పరిణామం. వైష్ణోదేవీ కళాశాల ఘటనలో చదువులో మెరిట్ కంటే మతమే ప్రభావం చూపగలిగిందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ఒక డాక్టర్ రోగి ప్రాణాలను కాపాడేటప్పుడు కులం, మతం చూడరు కదా. అలాంటి డాక్టర్ చదువులో అర్హత ఉండి, ర్యాంకు సాధించిన విద్యార్థులను అడ్డుకోవడమంటే దేశ ప్రగతిని అడ్డుకోవడమే. భారత రాజ్యాంగం మైనార్టీలకూ సమాన హక్కులు కల్పిస్తుంది. కానీ, అమలు లోపం ఉంది. ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను మతపరమైన రాజకీయాల నుంచి రక్షించాలి. మేధావులు ఇప్పటికైనా ఈ విషయంపై మౌనం వీడాలి.జెఎన్‌యుఎస్‌యు అధ్యక్షులు అదితి మిశ్రా, ఉపాధ్యక్షులు గోపికా బాబు, ప్రధాన కార్యదర్శి సునీల్ యాదవ్, సహాయ కార్యదర్శి దానిష్ అలీ, జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షులు నితీష్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. గతేడాది నవంబర్‌లో లైబ్రరీలు, తరగతి గదులతో సహా విద్యా ప్రదేశాలలో 'సామూహిక నిఘా' ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన నిరసనల సందర్భంగా జరిగిన సంఘటనపై విచారణ తరువాత ఈ క్రమశిక్షణ చర్య తీసుకున్నట్లు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ పేర్కొంది. చీఫ్ ప్రొక్టర్ ఎన్ జనర్ధన్ రాజు జారీ చేసిన ఉత్తర్వు ప్రకారం, సెంటర్ ఫర్ పొలిటికల్ స్టడీస్ నుండి పిహెచ్‌డి స్కాలర్ అయిన నితీష్ కుమార్‌ను రెండు సెమిస్టర్ల పాటు బహిష్కరించి, తక్షణమే జెఎన్‌యు క్యాంపస్‌లోకి ప్రవేశించకుండా నిషేధించారు. విశ్వవిద్యాలయ ఆస్తులకు నష్టం కలిగించారనే ఆరోపణలపై ఆయనకు రూ.29 వేలు జరిమానా కూడా విధించారు. అయితే, విద్యార్థి నేతలు ఈ ఆరోపణలను తిరస్కరించారు. నిరసన శాంతియుతంగా జరిగిందని, విద్యా ప్రదేశాలలో పెరుగుతున్న నిఘా సాంకేతికతల వినియోగాన్ని వ్యతిరేకించడంపై దృష్టి సారించారని పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు క్యాంపస్‌లో గోప్యత, ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. డానిష్ అలీ మాట్లాడుతూ జెఎన్‌యుఎస్‌యు ఆఫీసు బేరర్లకు క్రమశిక్షణా ఆదేశాలు అందాయని అన్నారు. "మాకు వర్సిటీ నుండి ఇప్పుడే ఆదేశాలు వచ్చాయి. మేము దీనిపై చర్చించి ఆందోళనకు సిద్ధం అవుతాం. విద్యార్థులంతా ఈ అప్రజాస్వామ్యక చర్యలపై ఐక్యంగా ఆందోళన చేస్తారు" అని ఆయన అన్నారు. జెఎన్‌యుఎస్‌యు మాజీ అధ్యక్షుడు నితీష్ కుమార్ కూడా విశ్వవిద్యాలయం నిర్ణయంపై తన బాధను వ్యక్తం చేశారు. 'జరిమానా కారణంగా, నేను తదుపరి సెమిస్టర్‌కు నా రిజిస్ట్రేషన్‌ను పూర్తి చేయలేను' అని ఆయన పేర్కొన్నారు. యూనివర్సిటీ తీసుకున్న ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య స్వేచ్ఛలను రాజీ పడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను "విద్యార్థి వ్యతిరేక" మరియు "ప్రజాస్వామ్య విరుద్ధం" అని పిలుస్తూ, విద్యార్థుల ఆందోళనలను లేవనెత్తినందుకు ఎన్నికైన ప్రతినిధులను తొలగించడానికి పరిపాలన ప్రయత్నిస్తోందని యూనియన్ వాదించింది. జెఎన్‌యుఎస్‌యుని కూల్చివేసే ఎజెండాతో చేసిన కుట్రలను యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ చేసిన ఆదేశాలు ప్రతిబింబిస్తాయని పేర్కొంది. రాజకీయ వ్యక్తీకరణను లేదా విద్యార్థి కార్యకలాపాలను అరికట్టడానికి క్రమశిక్షణా విధానాలను ఉపయోగించలేరని విమర్శించింది. సంఘీభావం కోసం పిలుపు "క్యాంపస్ రాజకీయాలపై లక్ష్యంగా చేసుకున్న దాడి"కి వ్యతిరేకంగా విద్యార్థులు, మద్దతుదారులు సంఘీభావంగా నిలబడాలని జెఎన్‌యుఎస్‌యు పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్య మార్గాలతో ఆదేశాలను వ్యతిరేకించడం కొనసాగిస్తామని పేర్కొంది. "ఇది పరిపాలనను ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నం" అని



స్పష్టం చేసింది. సస్పెన్షన్‌ను ఖండించిన ఎస్ఎఫ్ఐ. జెఎన్‌యుఎస్‌యు ఆఫీస్ బేరర్లకు అందజేసిన బహిష్కరణ నోటీసును, అలాగే వారిపై జారీ చేసిన బహిష్కరణ ఆర్డర్‌లను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండించింది. బహిష్కరణకు గురైన వారిలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి, జెఎన్‌యుఎస్‌యు ఉపాధ్యక్షురాలు గోపిక బాబు కూడా ఉన్నారని తెలిపింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆదర్శ్ ఎం సాజీ, శ్రీజన్ భట్టాచార్యలు ప్రకటన విడుదల చేశారు. ఎస్ఎఫ్ఐ జెఎన్‌యు అధ్యక్షురాలు, స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ కౌన్సిలర్ ఉత్స, జరిమానాలు విధించారని తెలిపారు. ఆదేశాలు, జరిమానాలకు సంబంధించి జెఎన్‌యు పరిపాలన విభాగం తీసుకున్న అప్రజాస్వామ్యక చర్యలు జెఎన్‌యు విద్యార్థి సంఘం సమిష్టి ప్రజాస్వామ్య హక్కులపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. విద్యార్థుల సమిష్టి ప్రతిఘటనను విచ్ఛిన్నం చేయడానికి ఒక ప్రయత్నంగా చూడాలని అన్నారు. ఎన్నికైన విద్యారి ఇక్కడ మైనార్టీ విద్యార్థుల పట్ల వివక్ష అనేది స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలోని అనేక ఘటనలను పరిశీలిస్తే.. మైనార్టీలను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రల్లో నేతలను బహిష్కరించడం జెఎన్‌యు విద్యార్థి వ్యతిరేక ఎజెండాను స్పష్టంగా ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఇది ఆర్ఎస్ఎస్ కు తొత్తుగా తనను తాను పూర్తిగా ప్రదర్శించుకుందని విమర్శించారు. జెఎన్‌యు పరిపాలన విభాగం ఇటీవల ఈ రకమైన 'క్రమశిక్షణా చర్యలను' సాధారణీకరిస్తోందని ధ్వజమెత్తారు. చట్టవిరుద్ధమైన, నియంతృత్వ పాలన భారాన్ని అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఇద్దరూ ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య శక్తులు సంఘీభావంగా నిలబడాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చింది.

# మహాసభ బీమా కార్మికోద్యమానికి దిక్సూచి

పల్లె వెలుగు ఫిబ్రవరి 6

భారతదేశ కార్మిక వర్గం మరొకసారి ప్రతిఘటనా పోరాటానికి పిలుపునిచ్చింది. కేంద్ర కార్మిక సంఘాలన్నీ కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి. 2014లో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారత కార్మికవర్గం చేస్తున్న 8వ దేశవ్యాప్త సమ్మె ఇది. సంయుక్త కిసాన్ మోర్చా, ఇతర వ్యవసాయ కార్మిక సంఘాలు ఈ సమ్మెకు బేషరతు మద్దతు ప్రకటించడం కేవలం సంఘీభావం కాదు. అర్.ఎస్.ఎస్ కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, దోపిడి విధానాలను నిరసిస్తూ కష్టజీవులు అందరూ ఐక్యంగా తమ సత్తా చూపాలనుకుంటున్న సందర్భం. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఈ సమ్మె పిలుపును క్రియాశీలంగా బలపరుస్తున్నది. పార్టీ సభ్యులు, క్యాడర్, పార్టీ సానుభూతిపరులు అందరూ, ప్రతి ఒక్కరూడ ప్రతి ఫ్యాక్టరీలో, ప్రతి ఆఫీసులో, ప్రతి క్షేత్రంలో, ప్రతి ఇంట్లో ఈ సమ్మె పిలుపు ప్రతిధ్వనించేలా కృషి చేయాల్సిన బాధ్యతను తలకెత్తుకోవాలి. సమ్మె నేపథ్యం. కార్మికులు, కష్టజీవులు, వ్యవసాయ కార్మికులు, రైతుల జీవనోపాధి మీద మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో దాడులు జరగడం మనం చూస్తున్నాం. 'సంస్కరణల' పేరిట మోడీ ప్రభుత్వం నయాఉదారవాద విధానాలను దూకుడుగా అమలుచేస్తున్నది. వ్యాపారాన్ని సరళతరం చేసే పేరిట యథేచ్ఛగా దోపిడి చేసుకునే అవకాశం కల్పించింది. శతాబ్ద కాలం పాటు కార్మికవర్గం సమరశీల పోరాటాలు, అశేష త్యాగాలతో సాధించుకున్న 'హక్కు'లను 'లేబర్ కోడ్'ల పేరిట కాలరాయాలని చూస్తున్నది. భారత కార్మిక వర్గాన్ని ఎలాంటి రక్షణకు అవకాశం లేని నిస్సహాయులుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కు, 8 గంటల పనిదినాలను హుళక్కి చెయ్యాలని చూస్తున్నది. 'నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్' పేరిట ఇన్సూరెన్స్, బ్యాంకింగ్, ఇంధన, రవాణా రంగాలలోని ప్రభుత్వ రంగ పరిశ్రమలను అగ్గువకి గుప్పెడు మంది ఆశ్రిత పెట్టుబడిదారులకు అమ్మేస్తున్నది. ఇది సంక్షేమ రాజ్యానికి ఆధారమైన సార్వభౌమ పునాదులపై దాడి చెయ్యడం మినహా మరొకటి కాదు. మతతత్వ-కార్పొరేట్ శక్తులు కార్మిక వర్గాన్ని అస్థిత్వ రాజకీయాల పేరిట విడగొట్టి వాళ్ళలో వాళ్ళకు తంపులు పెట్టి దేశ సంపదను, జాతి వనరులను అడ్డూ అదుపు లేకుండా కొల్లగొట్టేందుకు చూస్తున్నాయి. పోరాటం పట్ల సి.పి.ఎం వైఖరి. కార్మికవర్గ పోరాటాలను సి.పి.ఎం బలపరుస్తున్నది అంటే అది కేవలం సంఘీభావ ప్రకటన కాదు, విప్లవోద్యమ కర్తవ్యంలో భాగంగా పరిగణిస్తున్నది. జనతా ప్రజాస్వామిక విప్లవానికి, పెట్టుబడికి వ్యతిరేకంగా కార్మిక వర్గం సాగించే పోరాటాలకు మధ్యన అవినాభావ సంబంధం ఉన్నది. ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయడం ద్వారా లేబర్‌కోడ్‌లను రద్దు చెయ్యడం, గతంలో అమలులో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధరించి మరింత బలోపేతం చెయ్యడం, ద్రవ్యోల్బణానికి తగినట్లుగా మెరుగైన వేతనాలు సాధించుకోవాలన్న కార్మికవర్గం ఆకాంక్షలు నెరవేర్చడానికి మనం కృషి చేస్తున్నామని పార్టీ క్యాడర్ అర్థం చేసుకోవాలి. సామాజిక భద్రత సాధించుకోవడానికి కార్మిక వర్గం చేస్తున్న పోరాటం ఇది. మన దేశ శ్రామికవర్గంలో 90 శాతంగా ఉన్న అసంఘటిత కార్మికవర్గానికి సార్వజనీన వైద్య సౌకర్యం, పెన్షన్లు సాధించడానికి చేస్తున్న పోరాటం ఇది. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలన్న డిమాండ్ గ్రామీణ నిరుద్యోగంపై చేస్తున్న పోరాటంగా మనం చూడాలి. అలాగే వివిధ ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న లక్షలాది ఖాళీలను తక్షణమే భర్తీ చెయ్యాలన్న డిమాండ్ విద్యాధికులలో నిరుద్యోగాన్ని తగ్గించడానికి చేస్తున్న పోరాటంగా గుర్తించాలి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విత్తన బిల్లు, విద్యుత్




సవరణ బిల్లులు రైతులు, చిరు వ్యాపారస్థులు, చిన్న పరిశ్రమల యజమానులతో పాటు వినియోగదారులైన ప్రజలందరికీ తీవ్ర నష్టం చేకూర్చేవే. ఈ బిల్లులు మన వ్యవసాయ రంగాన్ని, చిన్న-మధ్యతరహా పరిశ్రమలను, ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని, కరెంట్ వినియోగదారులను దుంపనాశనం చేస్తాయి. భద్రత రీత్యా అత్యంత వ్యూహాత్మకమైన, అత్యంత ప్రమాదకరమైన అణు విద్యుత్ ఉత్పాదన రంగంలోకి ప్రైవేటు, విదేశీ పెట్టుబడిదారులకు ప్రవేశం కల్పించడానికిడఅలాగే బీమా రంగంలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను అనుమతించడాన్ని వ్యతిరేకించడానికి ఉద్దేశించిన ఈ సమ్మె పిలుపు విచ్చలవిడి ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి ఉద్దేశించినదే. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవడం అంటే దేశ సౌర్వభౌమాధికారాన్ని పరిరక్షించుకోవడమే. ఈ కారణాలన్నింటి దృష్ట్యా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె పిలుపును సి.పి.ఎం బలపరుస్తున్నది. పార్టీ క్యాడర్ యావత్తూ ఆ రోజున సమ్మెకు సంఘీభావంగా నిలబడాలి. సమ్మె జయప్రదం కావడానికి కేవలం ఫ్యాక్టరీలు, ఆఫీసులు మూగబోవడం తార్కాణం కాదు. కార్మిక వర్గం వీధుల్లో, పొలాల్లో కొదమ సింహాల్లా గర్జించడమే సమ్మె జయప్రదానికి సూచిక. వరకు-పార్టీ శాఖలన్నీ సమ్మె రోజున విస్తృత జన సమీకరణకు పూనుకోవాలి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com